ప్రజాశక్తి

మంగళవారం 4 జులై 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఇన్ఫోసిస్.. కొత్త ఉద్యోగాలు తెస్తుందా ?

◆ బెంగళూరు, చెన్నయ్, హైదరాబాద్‌ల్లో పనిచేస్తున్న వారినే విశాఖకు తీసుకొస్తారా ? ◆ ఐటి రంగంపై నగరంలో చర్చ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఈ నెలాఖరుకు విశాఖలో ఇన్ఫోసిస్ కార్యకలాపాలు ప్రారంభించే అవకాశాలున్నాయి. దీంతో ఐటి రంగంపై ప్రస్తుతం ఎక్కడికక్కడ చర్చ నడుస్తోంది. సదరు సంస్థ కొత్త ఉద్యోగాలు సృష్టిస్తుందా.. ఎక్కడెక్కడో ఉన్న ఉద్యోగులను ఇక్కడకు తెచ్చి సర్దుబాటు చేస్తుందా ? అన్న విషయంపై చర్చ సాగుతోంది.

ప్రస్తుతం విశాఖ రుషికొండలో సుమారు 25 ఐటి కంపెనీల్లో మూడు వేల మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. త్వరలో ఇన్ఫోసిస్ రానుండటంతో కొత్త ఉద్యోగాలు వస్తాయా ? అంటే అలాంటిదేమీ లేదని ఐటి రంగ నిపుణులు కుండబద్దలు కొట్టి చెబుతున్నారు. ఇన్ఫోసిస్ విశాఖకు రాగానే ఆరు వేల మంది పాత ఉద్యోగులే (చెన్నయ్, బెంగళూరు, మిగతా 2లో..

యూజర్ ఛార్జీలు, విద్యుత్ భారాలపై నేడు, రేపు నిరసనలు

జయప్రదానికి సిపిఎం పిలుపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : చెత్త పన్ను, విద్యుత్ ఛార్జీల పెంపును రద్దు చేయాలంటూ ఈ నెల 4, 5 తేదీల్లో సచివాలయాల వద్ద, నివాస ప్రాంతాల్లోనూ సిపిఎం తలపెట్టిన నిరసనలను ప్రజలు జయప్రదం చేయాలని ఆ పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. యూజర్ ఛార్జీల పేరుతో చెత్త పన్ను చెల్లించకపోతే అమ్మ ఒడి, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఆగిపోతాయని లబ్ధిదారులపై సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడటం దారుణమన్నారు. లక్ష్యాల ప్రకారం పన్నులు వసూలు చేయలేదని పది మంది సచివాలయ ఉద్యోగులను సస్పెండ్ చేయడం మిగతా 2లో..

దీక్షల్లో కూర్చున్న నాయకులు, ఉక్కు కార్మికులు

'ఉక్కు'ను ప్రైవేటీకరిస్తే ప్రజలు ఊరుకోరు

ప్రజాశక్తి - ఉక్కునగరం, కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరిస్తే ప్రజలు ఊరుకోరని, రానున్న కాలంలో తగిన బుద్ధి చెబుతారని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 872వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ డబ్ల్యుఎండి, యుటిలిటీస్, అడ్మిన్ టిటిఐ విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ మూడు నెలల పాటు నిల్వ ఉండాల్సిన రా మెటీరియల్‌ను కొన్ని రోజులకే పరిమితం చేయడం కేంద్ర ప్రభుత్వ కుట్రలో భాగమేనన్నారు. ప్రస్తుతం ప్లాంట్ పూర్తిస్థాయి ఉత్పత్తిని అందుకునేందుకు రూ.3 వేల కోట్లు అవసరమవుతుందని, మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఇన్ఫోసిస్.. కొత్త ఉద్యోగాలు తెస్తుందా ?

హైదరాబాద్‌లలో పనిచేస్తున్న వారు) ఇక్కడ కొచ్చి విధులు నిర్వహించనున్నారని తెలుస్తోంది. ఇతర రాష్ట్రాల్లో ఇన్ఫోసిస్‌లో పనిచేసే వారికోసం విశాఖలో ఏర్పాటు చేసే ఎరేంజ్‌మెంట్‌గా దీన్ని ఐటి నిపుణులు పేర్కొంటున్నారు.

విశాఖలో ఇన్ఫోసిస్ బ్రాంచి కార్యాలయం

విశాఖలో అదిగో.. ఇదిగో అంటూ ఇన్ఫోసిస్ ఐటి సంస్థపై రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకూ ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. ఈ నెలాఖరుకు ఆరు వేల మంది ఉద్యోగులతో ఆ సంస్థ రుషికొండలో అడుగుపెట్టనున్నట్టు తెలుస్తోంది. షిఫ్టుల వారీగా అంటే నెలలో రెండు వారాల పాటు ఆఫీసుకు సిబ్బంది వచ్చేలాగ వర్క్ ఛార్టర్ నిర్దేశించినట్లు తెలుస్తోంది. కోవిడ్ అనంతరం వర్క్‌ఫ్రం హోమ్ కాన్సెప్ట్‌కు ప్రపంచ దేశాలన్నీ దాదాపు చెల్లుచీటి ఇచ్చాయి. తాజాగా ఐటి కంపెనీలు కొత్త నినాదం అందుకున్నాయి. 'కూర్చొని నేర్చుకోవడం కష్టం.. బయట జనాలతో కలవాలి' అంటూ ఉద్యోగులకు తాజాగా బోధిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఇన్ఫోసిస్ మాత్రమే కాకుండా హెచ్‌సిఎల్, టిసిఎస్ కూడా విశాఖపై ఆసక్తి చూపుతున్నాయని రాష్ట్ర ఐటి రంగ ప్రతినిధులు చెబుతున్నారు. ప్రభుత్వంతో చర్చలు, సంప్రదింపులు జరుగుతున్నట్టు పేర్కొంటున్నారు. మద్దిలపాలెం సెంటర్‌లోని విప్రోలో 'పల్సస్' సంస్థ కొన్నాళ్లుగా కార్యకలాపాలు సాగిస్తోంది. దీని లీజు 2024తో ముగియడంతో వీరు ఆ భవనాన్ని త్వరలోనే ఖాళీ చేయనున్నారు. రుషికొండ హిల్స్‌లో సొంత భవనాన్ని పల్సస్ నిర్మించుకుని అక్కడకు షిఫ్ట్ అవుతోంది. అప్పుడు టిసిఎస్, హెచ్‌సిఎల్ విప్రో స్థలంలోకి వచ్చే అవకాశాలున్నాయి.

యుఎస్ సంక్షోభంతో
ఐటి ఆర్డర్లు ఉన్నాయా ?

అమెరికాలో ఆర్థిక సంక్షోభం ఇప్పట్లో సమసిపోయే అవకాశం లేదని ఐటి రంగ నిపుణులు, ఐటాప్ ప్రతినిధులు 'ప్రజాశక్తి' వద్ద వెల్లడించారు. 'ఐటి ఇండస్ట్రీకి డిమాండ్ అయితే విశాఖలో ఉంది. యుఎస్ సంక్షోభంతో వర్క్ లోడ్ తగ్గింది. వచ్చే ఆరు నెల్లలో అంటే 2024 ఏప్రిల్ నాటికి ఇది సమసిపోవచ్చని ప్రపంచ ఆర్థికవేత్తల తాజా అంచనా. ఈ సంక్షోభ ఎఫెక్ట్‌తో దేశంలోని చెన్నయ్, బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నంలలో ఐటి కంపెనీలు విస్తరణ ఊసు ఎత్తడం లేదు. కొత్త వారిని హైరింగ్ చేయడం మానేశారు' అని వారంటున్నారు.

యూజర్ ఛార్జీలు, విద్యుత్ భారాలపై నేడు, రేపు నిరసనలు

అన్యాయమన్నారు. దీనిని చట్ట విరుద్ధ చర్యగా పేర్కొన్నారు. వాస్తవానికి అనేక మంది పేదలకు ప్రభుత్వ పథకాలు అందాల్సి ఉందని, కరెంటు మీటర్లు, బిల్లులు, స్థలాలు వంటి కొర్రీలు పెట్టి పథకాలకు వారికి దూరం చేస్తున్నారని తెలిపారు. మరోవైపు కష్టాల్లో ఉన్న ప్రజలపై సర్దుబాటు ఛార్జీల పేరుతో విద్యుత్తు ఛార్జీల భారాన్ని ప్రభుత్వం మోపడం ప్రజలను మరింత కుంగదీయడమే అవుతుందన్నారు. వినియోగదారులకు, రైతుల పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లను బిగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. ఇవి ప్రజలు మోయలేని భారాలని తెలిపారు. ఈ క్రమంలో తలపెట్టిన నిరసనలను జయప్రదం చేయాలని కోరారు. ప్రజలంతా బిజెపి, వైసిపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాడాలని విజ్ఞప్తి చేశారు.

'ఉక్కు'ను ప్రైవేటీకరిస్తే ప్రజలు ఊరుకోరు

బ్యాంకుల ద్వారా రుణం పొందేందుకు ప్రయత్నించగా మోడీ సర్కారు అడ్డుపడటం దుర్మార్గమని అన్నారు. సొంత గనులు లేకున్నా ఆర్జించిన విశాఖ ఉక్కు కర్మాగారంపై కుట్రలకు తెగబడటం దారుణాతిదారుణమన్నారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు ఎన్.సత్యనారాయణ, శ్రీనివాసరావు, పి.శ్రీనివాస్, నరేంద్ర, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద..

స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు సోమవారానికి 823వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఇంటి పనివారల సంఘం కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి సిఐటియు నాయకులు పి.బాలభాను మాట్లాడారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కార్పొరేట్ సంస్థలకు అమ్మే అధికారం మోడీ ప్రభుత్వానికి లేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.లక్ష్మి, కె.దుర్గ, అప్పయ్యమ్మ, పాపయమ్మ పాల్గొన్నారు.

బిఒఐలో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మహిళలు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకం 'మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్'ను బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎమ్‌డి, సిఇఒ రజినీస్ కర్ణాటక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బ్యాంకు విశాఖ జోన్ జోనల్ మేనేజర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్ని శాఖల ద్వారా ఈ పథకం మహిళలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఇతర వివరాలకు సమీపంలోని తమ బ్యాంకు బ్రాంచిని సంప్రదించాలన్నారు.

ఐటి సెజ్‌కు సిటీ బస్సు పునరుద్ధరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : 2020లో కరోనా కారణంగా నిలిపివేయబడిన ఐటి సెజ్ బస్సును జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 5 నుంచి పునరుద్ధరించనున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.అప్పలరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సులో జిబిటి సిటీ ఆర్డినరీ (రూ.1010), మెట్రో (రూ.1140) పాసులుగలవారిని కూడా అనుమతిస్తున్నట్టు పేర్కొన్నారు. సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉత్తమ సేవలతో ఆర్‌టిసి ప్రజలకు మరింత చేరువకానుందని అన్నారు.

దళితులపై దాడిని ఖండిస్తూ కెవిపిఎస్ నిరసన

నిరసన తెలుపుతున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : గత నెల 25న గోపాలపట్నం నేతాజీ నగర్‌లో దళిత కుటుంబానికి చెందిన ముక్కు సుబ్బారావును, ఆయన కుటుంబ సభ్యులను కులం పేరుతో దూషించి, భౌతిక దాడికి పాల్పడిన రాయుడు రమణ, ఆయుడుకు సహకరించిన ఆరుగురు వ్యక్తులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలంటూ సోమవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై.రాజు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం నిర్మించిన కాలువ, రోడ్డు శిథిలావస్థకు చేరడంతో వాటిని బాగు చేయడానికి జివిఎంసి వారు ఇటీవల శంకుస్థాపన చేశారన్నారు. అప్పుడు అభ్యంతరం తెలిపిన కొందరు వ్యక్తులు గత నెల 25న నిర్మాణ పనులను అడ్డుకున్న సమయంలో ఇలా చేయడం సరికాదని అడిగిన ముక్కు సుబ్బారావును కులం పేరుతో తిట్టి అవమానించారన్నారు.

రాయుడు శ్రీను, రాంబాబు, రాయుడు జగదీష్, పల్లికుల నూకరాజు, పిల్లి మనోహర్ తదితరులు సుబ్బారావు కుటుంబ సభ్యులపై భౌతిక దాడికి పాల్పడ్డారన్నారు. వీరిపై అధికారులు, పోలీసులు ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా వైసిపి కార్పొరేటర్, జివిఎంసి అధికారి నిలిచిపోయిన కాలువ, రోడ్డు పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సుబ్బారావు కుటుంబ సభ్యులు, కెవిపిఎస్ నాయకులు ఎం.ఈశ్వరరావు, సిహెచ్.రామారావు, విజయ, సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి పాల్గొన్నారు.

7 నుంచి జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మారుతీ బాక్సింగ్ క్లబ్, విశాఖ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి 9 వరకూ కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరిట వైఎస్‌ఆర్ కప్ - 2023 జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు నిర్వహిస్తున్నామని మారుతీ బాక్సింగ్ క్లబ్ అధ్యక్షుడు మారుతీ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం మద్దిలపాలెంలోని వైసిపి నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు చేతుల మీదుగా ఈ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో త్రైక్వాండో కోచ్ ఆనంద్, విశాఖ బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు డి.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఇగ్నో అడ్మిషన్ల గడువు పెంపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో వివిధ దూరవిద్యా కోర్సులతో పాటు ఆన్‌లైన్ కోర్సులలో ప్రవేశాల కోసం గడువును ఈ నెల 15వ తేదీ వరకూ పెంచినట్లు ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయం అందిస్తున్న అన్ని సర్టిఫికెట్, డిప్లొమా, పిజి డిప్లొమా, డిగ్రీ, అన్ని పీజీ కోర్సులలో ప్రవేశాలు ఈ నెల 15 వరకూ లభిస్తాయన్నారు. ఈ విద్యా సంవత్సరానికిగానూ ఇగ్నో అనేక రంగాలలో యువతకు ఉపాధి అవకాశాలు పెంచే కొత్త కోర్సులను అందిస్తోందన్నారు. ఈ అడ్మిషన్లను https://ignouad-mission.samarth.edu.in ద్వారా పొందవచ్చని తెలిపారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలోని 11 జిల్లాల్లో ఉన్న అధ్యయన కేంద్రాలన్నింటిలో ఈ విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలు పొందే వీలుందని తెలిపారు. ప్రవేశాలన్నీ ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఫీజులు కూడా ఆన్‌లైన్‌లోనే చెల్లించాల్సి ఉందన్నారు. ఎంపిక చేసిన కోర్సులలో ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థుల కోసం పూర్తి ఫీజు రాయితీని విశ్వవిద్యాలయం కల్పిస్తోందన్నారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.1521/2022

Between:
State Bank of India, SME Centre, Visakhapatnam,
Rep. by its Manager ...Plaintiff
And:
M/s. Sri Mahadev Hardware & Electricals, Rep. by its Proprietor: Dhira Ram and another
...Defendants

SUMMONS

To, **Defendant No.2:**
Dhira Ram Choudhary,
S/o. Oba Ram Chowdhary,
Hindu, aged 25 years,
Prop: M/s. Sri Mahadev Hardware Electricals, Flat No.302,
Prem Plaza, Suryabagh,
Visakhapatnam.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **16-08-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **16-08-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI, Advocate
Balaji Nagar, Siripuram,
Visakhapatnam.

BEFORE THE HONOURABLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL FORUM AT SRIKAKULAM.
C.C. 15/2020

Between:
Rekhana Eswara Rao S/o Raghunadha Rao, Aged about 37 Years, Hindu, Retd. Head master, Resident of D.No: 13-9-33/1, opp: Zilla parished collector Bungalow Road, Srikakulam Town & district. --Complainant
And:
ABC Hospitals Visakhapatnam, Repre sented by its medical superintendent # Sevive No:27 plot No.5, health colts, Arilova Visakhapatnam.530040. --Opposite Party

NOTICE

R2. Dr. P.V. Ramesh Babu Slo Venkata Subbarao, Hindu, aged 46 years, attendant /Operating Surgeon, Residing at Survey No:27, plot No:5 health city, Arilova Visakhapatnam.

పై నెంబరు పిటిషన్‌లో మీకు ఎన్ని సార్లు శ్రీకోర్టువారి ద్వారా.. మిమ్మలను హాజరు కావలేనని నోటీసులు పంపినను మీరు తీసుకొనక, రిప్లై ఇవ్వనందున శ్రీకోర్టువారు పత్రికా నోటీసు ద్వారా మీకు తెలియజేయనది ఏమనగా మీ హాజరు నిమిత్తం **తేది 10-07-2023 ఉ॥ 10.30 ని॥లకు వాయిదా ఉన్నది.** కావున వాయిదా నాడు మీకు గల ఆక్షేపణలు పైకోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, లేదా న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీకుగల అక్షేపణలు తెలియచేసుకోవలెను. లేని ఎడల మీపరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలంగా తెలియజేయడంమైనది.

// By the Court order //
CH. SRIKANTH
Advocate for Complainant,
Srikakulam,
Cell: 9989563894.

మహారాజశ్రీ విశాఖపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.49/2019 O.S.296/2010

Between :
పాకలపాటి సత్యనారాయణరాజు . . . **DHR**
And :
ముదునూరి పీర్‌రాజు ...**JDR**

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటిషన్‌లో డిక్రీ బాకీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తము పై జడ్జిమెంటు డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్థిని తేది17-7-2023న వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున వేలం **తేది17-7-2023న ఉ॥గం॥ 10.30 ని॥ల నుంచి సా॥గం॥ 5.00** మధ్య సమయంలో వేలం వేయుదురు. సదరు వేలం పాటలో పాల్గొనదలచిన ఆసక్తి గల వారు పై తేదీన పై తెలిపిన శ్రీకోర్టు వారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొన వచ్చునని ఇందుమూలంగా యావన్మందికి తెలియ జేయడమైనది.

షెడ్యూలు ఆస్థి వివరములు

Item No.1
Vacant land total to an extent of Ac 2.36 conts In number of parts in survey No.154 i.e. in s.no.154-5 Ac. 0.34 cents, in s.no.154-8 Ac.0.88 Cents, in s.no. 154-10 Ac 0.33 Cents, in S.no.154-12 Ac 0.27 Cents, in S.No.154-13 Ac 0.32 Cents and In S.No.154-14 Ac.0.22 Cents, situated at vemulavalasa grama, Vemulavalasa panchayat, anandapuram Revenue Mandalam, Visakhapatnam District, Sub-Registry of Bheemunipatnam, Visakha patnam District, within limi of the Greater Visakhapatnam Municipal Corporation, "Visakhapatnam is bounded as follows:
East : Land belongs to Smt M Krishnaveni
South : Land belongs to Smt.M Krishnaveni
West: Land belongs to Smt.M Krishnaveni
North: Land belongs to Smt.M. Krishnaveni

Item No.2.
Vacant land total to an extent of Ac.2.36 Cents in number of parts in survey No.154 i.e.in S.N0.206-6 Ac.0.16 Cents, in S.N0.206-6 Ac.0.04 Cents, in S.N0.206-3 Ac.0.05 and in S.No206-11 Ac0.10 Cents, situated at Vemulavalasa grama, Vemulavalasa Panchayat, Anandapuram Revenue Mandalam, Visakhapatnam District, Sub- Registry of Bheemunipatnam, Visakhapatnam District, within limits of the Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam is bounded as follows:
East : Land in S.No.207
South : Lad in S.No.206/11
West : Land in S.No.206/5
North : Boundary of Vemulavalasa Grman.
D.Hr. Value is: Rs. 4,88,000/-
Amin Value is Rs.9,99,600/-
Jr. Value is not furnished.

S.NAGESH KUMAR
POTHINA RAMBABU, Advocates,
Visakhapatnam. **Cell No.9848063531**

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో నేవల్ ఆడిటోరియంలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి -ములగాడ: పారిశ్రామిక ప్రాంతంలో నేవల్ ఆడిటోరియంలో సోమవారం సాయంత్రం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేవల్ ఆడిటోరియంలో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగి పెద్దఎత్తున వ్యాపించడంతో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదమే తప్పింది. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. మల్కాపురం పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని వివరాలను సేకరిస్తున్నారు.

జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సమాజాభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న జర్నలిస్టుల కుటుంబాలకు అందరూ అండగా ఉండాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కోరారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో శ్రీనుబాబు తన సొంత నిధులతో పలువురు జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలం సేవలందించిన వీడియో జర్నలిస్టు శివప్రసాద్ కుటుంబానికి రూ.10 వేలు అందజేశామన్నారు. ప్రస్తుతం శివప్రసాద్ గోవా సమీపంలో వైద్యం పొందుతున్నాడన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించి తన పరిధి మేరకు సాయం అందించామన్నారు. మరో సీనియర్ సినీ జర్నలిస్టు బాబూదేవ్‌కు రూ.5 వేలు, జగదాంబ ప్రాంతానికి చెందిన జర్నలిస్టుకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శివప్రసాద్ భార్య వి.అన్నపూర్ణ, జర్నలిస్టు బాబూదేవ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 25వ వార్డు సీతంపేట మెయిన్ రోడ్ ఆంజనేయ స్వామి గుడి వద్ద రూ.18లక్షల వ్యయంతో సిసి డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణ పనులకు స్టాండింగ్ కమిటీ సభ్యులు, మెంబర్, స్థానిక వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కెకె.రాజు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎఇ శ్రీరామ్మూర్తి, సానబోయిన సురేష్, భోగవల్లి గోవింద్, హరిక్రిష్ణ, సారిపిల్లి సంతోష్, వెంకటేష్, ఎస్.పద్మ, ,వియ్యపు సంతోష్, శ్రీను, అశోక్, సన్ని, నాగు పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం, సింగనబంద పంచాయతీ కృష్ణంరాజుపేట ఎంపియుపి పాఠశాల వద్ద ఈ నెల 4న ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు చిట్టివలస సత్యసాయి సమితి జోన్ కన్వీనర్ గొట్టిపల్లి సత్యనారాయణ, జిల్లా జోనల్ కోఆర్డినేటర్ ఎంవి సత్యసాయికుమార్ తెలిపారు విశాఖ ఐ హాస్పిటల్ సౌజన్యంతో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్న వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- ఆనందపురం : ఎపిఇపిడిసిఎల్ మూడవ జోన్ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండలంలో విద్యుత్‌లైన్ల నిర్వహణ, మరమ్మతులకు ఈ నెల4న మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేయనున్నట్లు ఎఇ సురేష్‌కుమార్ తెలిపారు. లొడగలవానిపాలెం, సీతంపాలెం, జగ్గరాజుపాలెం, పందలపాక, యాతపేట, తదితర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

సింహాద్రి అప్పన్నకు తుదివిడత చందన సమర్పణ

ప్రజాశక్తి- సింహాచలం: సింహాద్రి అప్పన్నకు నాలుగో విడత చందన సమర్పణ ఆషాఢ పౌర్ణమి సోమవారం వేకువజామున సుప్రభాత సేవతో మేలుకొలుపు, ఆరాధన సేవా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం సుగంధ ద్రవ్యాలు మిళితం చేసిన చందనాన్ని స్వామికి సమర్పించారు. గిరి ప్రదక్షిణ చేయలేని భక్తులు చుట్టూ ప్రదక్షణ చేసేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు

'జగనన్న సురక్ష'లో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి- సీతమ్మధార: 42వ వార్డు రైల్వే న్యూకాలనీ, :జివిఎంసి హైస్కూల్‌లోనిర్వహించిన జగనన్న సురక్షలో ఉత్తర నియోజకవర్గ వైసిపిసమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కె.కె రాజు దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొని పలువురు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. స్థానిక కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, శ్రీనివాసరావు జోనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, బిసి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, ఎపిడి పద్మావతి, జెసిఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్, డైరెక్టర్స్ ప్రసాద్, మధు పాల్గొన్నారు.

ఆనందపురంలో సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

తగరపువలస : భీమిలి మండలం, మజ్జివలసలో జగనన్న సురక్షలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి పాల్గొని, అర్హులకు పలు ధ్రువపత్రాలు అందజేశారు. సర్పంచ్ తుపాకుల ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి డివిఎస్ఎన్ఎస్.రాజు, (వాసు రాజు), వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ దాట్ల పెదబాబు, జెడ్‌పిటిసి గాడు వెంకటప్పుడు, వైస్ ఎంపిపి బోని బంగారునాయుడు, ఎంపిడిఒ వెంకటరమణ, వైసిపి మండల అధ్యక్షులు గాడు శ్రీను, సరగడ రఘునాథరెడ్డి పాల్గొన్నారు

నక్కపల్లి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అందజేస్తున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. ఉద్దండపురం, డిఎల్ పురం గ్రామాల్లో ఆయన మాట్లాడారు. తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో సీతారామరాజు, డిటి నీరజ, ఈఓపిఆర్‌డి వెంకట నారాయణ, ఎంపీపీ రత్నం, జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ పాల్గొన్నారు .

కొత్తకోట: జగనన్న సురక్షలో భాగంగా పలు సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రభుత్వ విప్ ధర్మశ్రీ తెలిపారు. టి.అర్జా పురం-2, దొండపూడి గ్రామాలలో నిర్వహించారు. ఎంపిపి పైల రాజు, సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాధరావు, వైస్ ఎంపిపి మత్స భవాని ప్రసాద్, స్పెషలాఫీసర్ రవికిరణ్, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపిడివో వెంకన్నబాబు పాల్గొన్నారు.

గొలుగొండ: ప్రజలందరికీ సేవలు అందాలనే లక్ష్యంతో జగనన్న సురక్షను ప్రభుత్వం ప్రారంభించిందని జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, ఎంపీపీ జి.మణికుమారి, ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కర నాయుడులు తెలిపారు. కృష్ణదేవిపేట, రావణాపల్లి గ్రామ సచివాలయాల వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇన్చార్జి తహశీల్దార్ ఆనందరావు, ఎంపీడీఓ డేవిడ్‌రాజు, ఈఓపిఆర్‌డి రఘురాం, సర్పంచ్ సత్యం నాయుడు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని జెడ్.తుని, జి.భీమవరం గ్రామాలలో సోమవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి కలగా లక్ష్మి, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్‌రాజు, వైస్ ఎంపిపిలు పెంటకోట జ్యోతి, నమ్మి మీనా, సర్పంచ్‌లు కలగా గున్నయ్య నాయుడు, కొన అరుణ, హనుమంతు వెంకట లక్ష్మణరావు పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల, మార్టూరు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. వైఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, ఎంపిపి గొర్లె సూరిబాబు, సర్పంచ్లు తట్ట పెంటయ్య నాయుడు, కరణం రెవెన్యూ నాయుడు పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని చౌడువాడలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్. జెడ్పిటిసి ఈర్లే అనురాధ పాల్గొని మాట్లాడారు. మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, ఎంపీడీవో కాండ్రేగుల శశి దేవి, తహశీల్దార్ రమేష్ బాబు, డిప్యూటీ తహశీల్దారు రమేష్ బాబు, సర్పంచి దాడి ఎరుకు నాయుడు. వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, స్థానిక ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

సమస్యల ఏకరువు పెట్టిన టిడిపి ఎంపిటిసి

ఆనందపురం: మండలంలోని గంభీరం, వెల్లంకి గ్రామ పంచాయతీల్లో జగనన్న సురక్షలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా వెల్లంకిలో టిడిపి ఎంపిటిసి పడాల అప్పలనాయుడు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. రోడ్లు, డ్రైనేజీలు, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. జగనన్న కాలనీల్లో ఇళ్లస్థలాలను అర్హులైన స్థానికులకు కాకుండా ఇతర ప్రాంతాల వాసులకు ఇచ్చారని ఆవేదన, ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై ఎమ్మెల్యే ముత్తంశెట్టి స్పందిస్తూ, అర్హులకు న్యాయం చేస్తానని హామీనిచ్చారు. సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, స్పెషలాఫీసర్, డిప్యూటీ కలెక్టర్ సత్యప్రభ, డిఎల్‌డిఒ పూర్ణిమ, ఎంపిడిఒ అడపా లవరాజు, తహశీల్దార్ లోకవరపు రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం, మజ్జి వెంకటరావు, వైస్ ఎంపిపిలు పాండ్రంకి శ్రీను బొట్ట ధనలక్ష్మి రామకృష్ణ, భీమిలి ఎఎంసి చైర్మన్ ఎలమంచిలి సత్యనారాయణ, కాకర్లపూడి శ్రీకాంత్, గండ్రెడ్డి శ్రీను, పిన్నింటి వెంకటరమణ, కంచరపు శ్రీను, కోర్రాయి సూరిబాబు పాల్గొన్నారు.

విశాఖలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖపట్నంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాపా ధనుంజయ, ప్రధాన కార్యదర్శి చవల మురళీకృష్ణ కోరారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులందరికీ పని కల్పించాలని, పనికి తగిన వేతనం ఇవ్వాలని, అందరికీ బీమా, ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సొంత గృహాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు బైటిలి మీనాక్షి రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి నిర్మల భాను, కోశాధికారి శిల్లా సుజాత, ముత్తుకూరు నరసింహులు, దారపు ప్రసాదరెడ్డి, గంధం విజయ రమణి, తలారి సురేష్, మాసవరపు శ్రీనివాస్, శంకర్, లక్ష్మి పాల్గొన్నారు.

'తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోం'

ప్రజాశక్తి- పెందుర్తి : టిడిపి నాయకులు తమపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని 95వ వార్డు వైసిపి కార్పొరేటర్ ముమ్మన దేముడు అన్నారు సోమవారం సుజాతనగర్ ప్రైవేట్ కల్యాణ మండపంలో మీడియాతో మాట్లాడుతూ 123/4,5 సర్వేనెంబర్లలోని ప్రభుత్వ భూమి కబ్జా చేశామని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆరోపిస్తున్నారని, దానికి వైవి సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే అదీప్‌రాజ్ అండదండలున్నాయని విమర్శలు చేయడం సరికాదన్నారు.ఆ భూమిని మార్కెట్ రేటు ప్రకారంగా హైకోర్టు ఆర్డర్‌తో కొన్నామని, జివిఎంసి ప్లాన్ అప్రూవల్‌కు పెట్టామన్నారు. దీనిపై ఆరోపణలు నిరూపిస్తే, తాను కార్పొరేటర్ పదవికి రాజీనామా చేస్తానన్నారు. సమగ్ర విచారణ జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ప్లాస్టిక్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి -మధురవాడ: అంతర్జాతీయ ప్లాస్టిక్ నివారణ దినోత్సవం సందర్భంగా వార్సా నివాస్ ఆధ్వర్యంలో సోమవారం మధురవాడలోని ఐటి సెజ్ సమీపంలోని హరిత అపార్ట్‌మెంట్ వద్ద సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కల్పించారు. వార్సా ప్రధాన కార్యదర్శి బి.బి.గణేష్, సిఐటియు మధురవాడ జోన్ ప్రధాన కార్యదర్శి పి. రాజ్‌కుమార్, నివాస్ ప్రధాన కార్యదర్శి పిట్టా నారాయణమూర్తి, మధురవాడ జోన్ అధ్యక్షుడు సిహెచ్ గోవిందరావు, హరిత గార్డెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.మాధవి రాణి, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ పి.బుల్లిబాబు, తనూజ, పుష్పలత, సుదర్శనరావు, మాజీ కార్పొరేటర్ బాబూరావు, శేషగిరిరావు, నరసింహమూర్తి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

భవనం పైనుంచి పడి కార్మికుడు మృతి

ప్రజాశక్తి -మధురవాడ : నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి ప్రమాదవశాత్తు పడి కార్మికుడు మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుందని పిఎం.పాలెం సిఐ వై.రామకృష్ణ తెలిపారు. ఏడో వార్డు వాంబే కాలనీకి చెందిన జోగి దశరథ (35) బక్కన్నపాలెంలో బహుళ అంతస్త భవనంలో పనిచేస్తున్నాడు. ఆదివారం ఎప్పటిలాగానే పనిచేస్తుండగా, ప్రమాదవశాత్తు కింద పడి దుర్మరణం పాలయ్యాడు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదుమేరకు హెచ్‌సి సన్యాసిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి-పెందుర్తి:. మండలంలోని సరిపల్లి గ్రామ సమీపంలో రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. జిఆర్‌పి ఎస్‌ఐ పి.కోటేశ్వరరావు సమాచారం మేరకు 40ఏళ్ల వయస్సున్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం రైల్వేట్రాక్‌పై ఉందన్న సమాచారంతో వచ్చి పరిశీలించామన్నారు. మృతికి కారణాలపై ఆరా తీస్తున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జిఆర్‌పి ఎస్‌ఐ కోటేశ్వరరావు తెలిపారు

కారు ఢీకొని వ్యక్తి మృత్యువాత

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని గొడిచెర్ల జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు ఎ శిరీష తెలిపారు. పాయకరావుపేట మండలం రాజగోపాలపురం గ్రామానికి చెందిన ఉప్పాడ గోవిందరెడ్డి (47) బైక్‌పై నక్కపల్లి వస్తుండగా గొడిచెర్ల వద్ద వెనక నుండి వస్తున్న కారు బలంగా ఢీకొంది. దీంతో పంట పొలాల్లోకి తుళ్లిపోయిన గోవిందరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. కారు కూడా పొలాల్లోకి దూసుకుపోయింది. కారులో ప్రయాణిస్తున్న పాత్రేరు గ్రామానికి చెందిన బి దుర్గాప్రసాద్, రాంబాబు స్వల్పంగా గాయపడ్డారు. వారిని కాకినాడ ఆసుపత్రికి తరలించారు. మృతుడు గోవిందరెడ్డి సోదరుడు వరహాలురెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని వెల్లంకి సమీపంలో జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. వివరాలివి. ఆరిలోవకు చెందిన కరణం రమేష్ (34) భోగాపురం సవరవిల్లి, సన్‌రైజ్ వద్ద సివిల్ కాంట్రాక్టర్ పనులు చేస్తూ ఉంటాడు ఈ క్రమంలో రోజూమాదిరిగానే ఆదివారం తన హీరో హోండా గ్లామర్ బైక్‌పై విధులకు వెళ్లి, తిరిగి వస్తుండగా, వెల్లంకి సాధువు మఠం సమీపంలో సర్వీస్ రోడ్డులో ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొని తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య శారద ఆదర్శనగర్ గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్నారు.వీరికి పాప, బాబు ఇద్దరు పిల్లలున్నారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. ఆనందపురం ఎస్ఐ నర్సింహామూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నారు

నిధులిమ్మంటే అరెస్ట్ చేస్తారా?

ప్రజాశక్తి -ఆనందపురం: గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను సర్పంచ్‌ల సంతకాలు లేకుండా దారిమళ్లించి, సర్పంచ్‌ల హక్కులను వైసిపి ప్రభుత్వం కాలరాస్తోందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులూరు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు అన్నారు. దీనిపై పంచాయతీరాజ్ కమిషనర్కు విన్నవించేందుకు తాడేపల్లి వెళుతున్న సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు.

కేంద్ర ప్రభుత్వం 2019-22 వ ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి 14,15వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రంలోని 12918 గ్రామ పంచాయతీలకు రూ. 8,660 కోట్లను కేటాయిస్తే, సర్పంచుల సంతకం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించి, దారి మళ్లించి, సొంత పథకాలకు, సొంత అవసరాలకు వాడుకుందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం ద్వారా కేంద్రం పంపిన రూ.2010 కోట్లు, ఈ ఏడాది రావాల్సిన రూ.2020 కోట్లుతో కలిపి, రూ.12690 కోట్లను వెంటనే సర్పంచుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులకు, ఎంపిటిసిలకు గౌరవ వేతనం నెలకు రూ.15 వేల ఇవ్వాలని, గ్రామ సచివాలయాలు, వాలంటీర్లను గ్రామపంచాయితీల ఆధీనంలోకి తీసుకురావాలన్నారు.

టెన్త్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2022-23 విద్యా సంవత్సరంలో 550పైబడి మార్కులు సాధించిన పదోతరగతి విద్యార్థులకు త్వరలో నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు స్థానిక సన్ స్కూల్ అధినేత కైతపల్లి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1వ తేదీ నాటికి విద్యార్థి ఆధార్ కార్డు, మార్కుల జాబితా జిరాక్స్ కాపీలతో తమ పాఠశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అలా నమోదైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. పది పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు

సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం

సంక్షేమ పథకాల బ్రోచర్ ఇస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి-సీతమ్మధార : సమస్యలను గుర్తించి, వాటిని సత్వరమే పరిష్కరించే లక్ష్యంతో గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె.రాజు అన్నారు. సోమవారం 42వ వార్డు రైల్వే న్యూకాలనీ, కన్నారావు వీధి ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి,శ్రీనివాసరావుతో కలిసి ఇంటింటికి వెళ్లి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సీఎం జగన్‌అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నీ అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, మాజీ కార్పొరేటర్ బులుసు జగదీశ్, యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జి అవనాపు విక్రమ్, జిల్లాఅధ్యక్షులు ఆళ్ల శివగణేష్, డైరెక్టర్లు రాయుడు శ్రీను, నాగమణి, ఎయిర్‌పోర్టు సలహా కమిటీ సభ్యుడు అంబటి శైలేష్, వార్డు వైసిపి నేతలు బోగవల్లి గోవింద్, సమ్మెట్ల వెంకటేష్ పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై వినతి

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్టీల్ ఇంటక్ ప్రధానకార్యదర్శి మంత్రి రాజశేఖర్ నేతత్వంలో నేతల బృందం సోమవారం ఉక్కు డైరెక్టర్ (పర్సనల్) సురేష్‌చంద్ర పాండేకు వినతి పత్రం అందజేశారు. ప్లాంట్ క్యాంటీన్‌లో పరిశుభ్రత లోపించి అధ్వానంగా ఉందని, క్యాంటీన్‌లో ఫ్యాన్‌లు కూడా లేవన్నారు. ఉద్యోగుల వేతన సవరణ చేయాలని, ఆర్‌కార్డు నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. దీనిపై డైరెక్టర్ పర్సనల్ పాండే సానుకూలంగా స్పందించారని ఇంటక్ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు తెలిపారు. కార్యక్రమంలో డి.సాహు, బిఎంకె నాయక్, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, జివి.సుబ్బయ్య, పివి..నగేష్, సిహెచ్.సుదర్శన్, పి.పోతారెడ్డి, గోపిశెట్టి వెంకటరావు, గంగవరం గోపి, మింది దేముడు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

6న కలెక్టరేట్ వద్ద ధర్నా : ఎఐవైఎఫ్

ప్రజాశక్తి - ఆరిలోవ : వివిధ ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 6న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి సహాయ కార్యదర్శి కొమర వై.రాంబాబు, కొమర సందీప్ కోరారు. సోమవారం ఆరిలోవ అంబేద్కర్ కూడలి వద్ద వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఆర్‌బికె కేంద్రాల్లో ఖాళీగా ఉన్న వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు(ఎహెచ్‌ఎ) భర్తీ చేయాలని కోరారు. గ్రూప్ 1, 2 పోస్టులతోపాటు మెగా డిఎస్‌సి ద్వారా 50 వేల ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ, మెటీరియల్ అందించాలని కోరారు. నిరుద్యోగ యువతకు రూ 10వేలు నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరారు. ఎఐవైఎఫ్ ఆరిలోవ కమిటీ నేతలు చైతన్య, సింహాచలం, శేఖర్, కాసుబాబు పాల్గొన్నారు.

'చెత్త' సమస్యపై

6న జివిఎంసి జోనల్ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి- గాజువాక : ప్రతిఘటన ఉద్యమాలు విస్తృతంగా పెరిగినప్పుడే చెత్తపన్ను వసూలుపై ప్రభుత్వం వెనక్కి తగ్గుతుందని సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు అన్నారు. సోమవారం సాయంత్రం చెత్తపన్ను వసూలుకు అధికారులు బెదిరింపులపై తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, చెత్తపన్నును చాలామంది వ్యతిరేకిస్తున్నా, తాగునీటి సరఫరా, డ్వాక్రా సంఘాలకు రుణాలు నిలుపుదల వంటి చట్టవిరుద్ధమైన బెదిరింపులకు అధికారులు పాల్పడుతున్నారన్నారు. అయినా ప్రజలు వెనకడుగు వేయకుండా, ఉద్యమాన్ని మరింత విస్తృతం చేసి, రాష్ట్రవ్యాప్తంగా ప్రభావితమయ్యేలా తీవ్రం చేస్తేనే ప్రభుత్వం వెనక్కు తగ్గుతుందన్నారు. చెత్తపన్ను వ్యతిరేక ఉద్యమానికి తనవంతు పూర్తి సహకారం ఉంటుందని, దీనిపై జివిఎంసి కౌన్సిల్‌లో నిలదీసిపోరాడతానని పిలుపునిచ్చారు. అంతేకాక తోటి కార్పొరేటర్లతో సంతకాల సేకరణ చేపట్టి, జివిఎంసి అధికారులకు నివేదిస్తాన్నారు. ఈ నెల 6న జివిఎంసి గాజువాక జోనల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రకటించారు. ఒకవైపు చెత్తపై పన్ను వేస్తున్న జివిఎంసి, మరోవైపు నగరంలో ఉన్న 580 చెత్త సేకరణ వాహనాలను ఒక్కొక్కదానికి నెలకు రూ.65వేలు

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ డాక్టర్ గంగారావు

చెల్లిస్తూ, వైసిపికి చెందిన కాంట్రాక్టర్‌కు ప్రజల నుంచి పన్నుల రూపేణా సేకరించిన సొమ్మును జివిఎంసి దోచిపెడుతోందని మండిపడ్డారు. చెత్తసేకరణను కూడా లాభసాటి వ్యాపారంగా మార్చేసిన వ్యవహారంపై కౌన్సిల్‌లో ప్రశ్నిస్తానన్నారు. తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సెక్రెటరీ తవిటయ్య, ఉపాధ్యక్షులు తౌడన్న, సిరి అపార్ట్‌మెంట్ ప్రతినిది శివకుమార్, గ్రీన్‌లైఫ్ అపార్ట్‌మెంట్‌కు చెందిన నారాయణరావు, వార్యా కమిటీ సభ్యుడు వాసు, అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

త్వరలో రాహుల్‌గాంధీ స్టీల్‌ప్లాంట్ సందర్శన

ప్రజాశక్తి -గాజువాక.: విశాఖ స్టీల్‌ప్లాంట్ సందర్శనకు కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్‌గాంధీ త్వరలో రానున్నారని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త జెర్రిపోతుల ముత్యాలు తెలిపారు. సోమవారం గాజువాకలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, ఖమ్మం పర్యటనలో భాగంగా గన్నవరం విమానాశ్ర యంలో రాహుల్ గాంధీని ఎపిసిసి అధ్యక్షుడుగిడుగు రుద్రరాజు,ఇతర నేతలు స్వాగతించిన తర్వాత, విశాఖ ఉక్కు సందర్శనకు రావాలని కోరగా, రాహుల్ సమ్మతించారన్నారు. ఈ నెల, లేదా వచ్చేనెలలో రాహుల్ విశాఖ రానున్నారని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నేతలు యరబాల భూలోక, చక్రదర్ రావు, ఎం.వర్మ, కొత్తపల్లి పెంటయ్య, శనివాడ హరిబాబు, పి. నరసింగరావు, టి.నరసింగ రావు, అప్పారావు, ఆనంద్, షరీఫ్ పాల్గొన్నారు.

'గీతం' మూర్తికి ఘననివాళి

మూర్తి స్మృతివనం వద్ద నివాళులర్పిస్తున్న గీతం ప్రతినిధులు

ప్రజాశక్తి- మధురవాడ : గీతం విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు, విద్యావేత్త, పార్లమెంటేరియన్ డాక్టర్ ఎంవివిఎస్.మూర్తి 85వ జయంతిని సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. వర్సిటీ ఆవరణలోని మూర్తి విగ్రహం, స్మృతివనం వద్ద గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, విసి ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ్, ప్రోవైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, కేంపస్ లైఫ్ ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రో వైస్‌ఛాన్సలర్ బి.గీతాంజలి, లా కళాశాల డీన్ అనితారావు, గీతం మేనేజ్‌మెంట్ డీన్ అమిత్‌భద్ర, ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేధవతి, గీతం దంత వైద్య కళాశాల, ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ సీతారామరాజు తదితరులు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అలాగే 8వ వార్డులో ఎంవివిఎస్ మూర్తికి టిడిపి అధ్యక్షులు చెట్టుపల్లి గోపి నివాళులర్పించారు.

భీమునిపట్నం : స్థానిక టిడిపి కార్యాలయంలో గీతం వర్సిటీ వ్యవస్థాపకులు, మాజీ ఎంపి, ఎంవివిఎస్ మూర్తి చిత్రపటానికి టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశాఖ ఎంపిగా మూర్తి చేసిన సేవలను కొనియాడారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మూడో వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్ర, ఉపాధ్యక్షులు ఎం సంజీవ్‌కుమార్, నాయకులు పాసి త్రినాథ్ కుమార్, సిద్ధార్థ వర్మ, కనకల అప్పలనాయుడు, గరే సదానంద, తాటిపూడి అప్పల రాజు, డి వెంకటేష్ పాల్గొన్నారు

నేడే కుంచుమాంబ పండుగ

మాధవధార కుంచుమాంబ ఆలయం

ప్రజాశక్తి- మాధవధార

మాధవధారలో కుంచుమాంబ, కనకమహాలక్ష్మి, కొత్త మహాలక్ష్మి అమ్మవార్ల పండగ మహోత్సవాలు కొన్ని దశాబ్దాలుగా ఆనవాయితీగా, వైభవోపేతంగా జరుగుతున్నాయి. గతంలో అమ్మవార్ల సేవలను కంచరాన కుటుంబీకులు, ఉత్సవ నిర్వహణ బాధ్యతను సనపల (మున్సబు) కుటుంబీకులు స్వీకరించేవారు. తదనంతర కాలంలో శ్రీ మాధవ యువజన సమాజం ఈ ఉత్సవ నిర్వహణ బాధ్యతను తీసుకుంది. అమ్మవార్ల సేవలను కంచరాన చంద్రయ్య కుటుంబం చేస్తోంది. గడచిన రెండేళ్ల కరోనా కారణంగా అమ్మవార్ల పండుగను ఆర్భాటంగా అమ్మవారి పండుగను జరుపు కోవడానికి వీలులేని పరిస్థితుల్లో ఆచారబద్ధంగా నిర్వహించుకున్న స్థానికులు, ఈ ఏడాది వైభవంగా నిర్వహించే ందుకు సన్నద్ధ మౌతున్నారు. ఈ నేపథ్యంలో ఈ పండుగ విశేషాలను పున:స్మరణ చేసుకుందాం.

ఫలసాయం అందాక పండగకు తెరదీత

ఏటా మాధవధారలో తోటల ఫలసాయం అందిన జూన్, జులై నెలల్లో మాధవధారలో అమ్మవార్ల పండుగను నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది జూన్ 29 నుంచి జులై 16వ తేదీవరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జూన్ 29న పండుగ చాటింపు, 30న అమ్మవారి సంత, కంచరాన కుటుంబం వారు గ్రామ ప్రజల తరపున జూలై 1వ తేదీన గ్రామ పొలిమేరల వద్ద పిడతలతో సత్తెమ్మకు కుంభం పెట్టారు. జూలై 2న గ్రామ పొలిమేరల వద్ద దాగర్లలో మరిడమ్మకు కుంభం పెట్టారు. జూలై3న కుంచుమాంబ ఆలయం నుంచి తోలేళ్ల ఉత్సవం నిర్వహించారు. మాధవధార రామాలయం ఎదురుగా ఉన్న స్థలంలో వేపకర్రతో తయారుచేసిన అమ్మవారి ప్రతిమలను ప్రతిష్టించారు. దీనినే సదరం పట్టు (సతకంపట్టు) అంటారు. ఉత్సవాలు అక్కడ నుంచే మొదలౌతాయి. జూలై 4న మంగళవారం ముఖ్యమైన కుంచుమాంబ అమ్మవారి పండుగను నిర్వహిస్తారు. ఆ రోజు ఉత్తరాంధ్ర జిల్లాల్లోని చాలా ప్రాంతాల నుంచి ఈ పండుగకు ప్రజానీకం హాజరౌతారు.

సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు

పండుగ నిర్వహణలో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్టేజీ ప్రోగ్రాంలు, నేలవేషాలు, బళ్ల వేషాలు, ఇతర పౌరాణిక, జానపద కళారూపాలు వంటి సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వీటితోపాటు పులివేషాలు కూడా ఉంటాయి. వీటిని గ్రామస్తులే వేస్తారు. అమ్మవారిని పూలఘటంతో ఇంటింటికీ తిప్పి ఆశీర్వచనాలు పొందుతారు. సాయంత్రం ఐదు గంటలకు సదరంపట్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి ఎంతో ఉత్సాహంగా రాత్రి 12గంటలకు కుంచుమాంబ ఆలయానికి చేరుకోవడం ద్వారా అనుపు ఉత్సవం ముగుస్తుంది. తరువాత వచ్చే మంగళవారం జూలై 11న మారువారం నిర్వహిస్తారు. 13న కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఇది కూడా సదరంపట్టు వద్ద ప్రారంభమై, కనకమహాలక్ష్మి అమ్మవారి చెట్టు (సీతన్న గార్డెన్స్) వద్దకు చేరుకోవడంతో అనుపు ఉత్సవం ముగుస్తుంది. జులై 16న కొత్త మహాలక్ష్మి అమ్మవారి మహో త్సవం జరుగుతుంది. ఇదికూడా సదరం పట్టు వద్ద ప్రారంభ మౌతుంది. అమ్మ వారి వేడుకకు వందలాది మంది మహిళలు కడవలు, బిందెలతో నీళ్లు తీసుకుని వెళతారు. అమ్మవారి చెట్టు వద్దకు చేరుకున్న తర్వాత ఈ నీటితో అమ్మవారి చెట్టుకు అభిషేకం చేస్తారు. ఆ నీటిని శిరస్సుపై చల్లుకుంటారు. ఈ ఉత్సవంలో మొత్తం పండుగ ముగుస్తుంది. ఉత్సవంలో ఏర్పాటు చేసే ప్రతి సాంస్కృతిక కార్యక్రమం సందేశాత్మకంగానూ, ఉత్సాహం, వినోదభరితంగా ఉంటుంది.

ఏర్పాట్లు పూర్తి

సనపల రాంగోపాలరావు

పప్పల రామచంద్రరావు

మాధవధార : మాధవధార కుంచమాంబ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీమాధవ యువజన సమాజం కన్వీనర్ సనపల రాంగోపాలరావు, సహాయ కన్వీనర్ పప్పల రామచందర్రావు. తెలిపారు. మాధవధార శతకంపట్టువద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తగు చర్యలు చేపట్టామన్నారు. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరంలతోపాటు తూర్పుగోదావరి జిల్లాల నుంచి అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తారని, ఈ మేరకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. మాధవధార ప్రాంతాలకు చెందిన మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, మానవసేవే మాధవసేవ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాధవధార గ్రామ పెద్దలు, ప్రజలు సహాయ సహకారాలతో అమ్మవారి పండుగను ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ధర్నాలతో దద్దరిల్లిన కలెక్టరేట్

ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నేపథ్యంలో పలు సమస్యలపై వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యాన కలెక్టరేట్ ముందు ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పందనలో సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలని ధర్నా

ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు తక్షణమే ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్‌వి.నాయుడు, ఉపాధ్యక్షులు చింతకాయల శివాజీ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు అధికారులు 6100 కానిస్టేబుళ్లు, 411 ఎస్సై పోస్టులకు 2022 నవంబర్ 28న నోటిఫికేషన్ విడుదల చేసి, 2023 జనవరి 22న ప్రిలిమ్స్ పరీక్షలు నిర్వహించారని తెలిపారు. 4,59,182 మంది కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షకు హాజరు కాగా, 95,208 మంది, 1,51,243 మంది ఎస్ఐ పరీక్ష రాయగా, 25వేల మంది అర్హత సాధించారని పేర్కొన్నారు. వీరికి మార్చి 14న ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వంచాల్సి ఉండగా, నేటికీ నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కూండ్రపు సోమునాయుడు, నాయకులు ఎర్రిపల్లి రాము, చెల్లూరి నూకన్న, మామిడి నానాజీ, బంటు శివ, పాంగి చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా ప్రమాదాలపై సమగ్ర విచారణ కోరుతూ...

అనకాపల్లి : అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌లోని సాహితీ ఫార్మా కంపెనీ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రుత్తల శంకర్రావు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన రోజు చనిపోయిన కార్మికులకు ఇచ్చిన విధంగా గాయపడి మరణించిన కార్మికుల కుటుంబాలకు కూడా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నాలుగేళ్ల కాలంలో ఫార్మా ఎస్ఈజెడ్ కంపెనీలలో 44 ప్రమాదాలు జరిగాయని, అనేకమంది కార్మికులు మృత్యువాత పడ్డారని తెలిపారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినపుడు ప్రభుత్వం నుండి కూడా నష్టపరిహారం అందించాలని, భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా ఫార్మసీ, ఎస్ఈజెడ్ కంపెనీలలో అధికారుల పర్యవేక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వివి.శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, కమిటీ సభ్యులు కూండ్రపు సోమునాయుడు, పి.మాణిక్యం, దాకారపు దార వరలక్ష్మి, సుధ, చలపతి పాల్గొన్నారు.

పిఎసిఎస్‌ల ప్రైవేటీకరణను నిరసిస్తూ కలెక్టరేట్ ముట్టడి

ప్రజాశక్తి-అనకాపల్లి

పిఎసిఎస్‌ల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఏపి రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం అనకాపల్లి కలెక్టరేట్‌ను పిఎసిఎస్ ఉద్యోగులు ముట్టడించారు. కలెక్టరేట్ లోపలకు వెళ్లేందుకు ఉద్యోగులు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉద్యోగులు, పోలీసుల మధ్య కొంతసేపు తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఉద్యోగులు పోలీసులను తోచుకుంటూ ప్రధాన ద్వారం వరకు వెళ్లగా, గేట్‌కు తాళాలు వేయడంతో అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.నాగభూషణం, శివరామకృష్ణ మాట్లాడుతూ రిటైర్మెంట్ గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్‌మెంట్‌కు 62 సంవత్సరాల వయోపరిమితి పెంచాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, షేర్ దానంపై ఆరు శాతం వడ్డీని పిఎసిఎస్‌లకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఓఎస్ ఈశ్వరరావు, ఎమ్మెస్‌సిహెచ్ నాయుడు, ఆర్ వెంకటరావు, స్వామి, వెంకట్రావు, త్రినాథ్, కేశవ సిఐటియు నాయకులు రుత్తల శంకర్రావు, గనిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

అనకాపల్లి కలెక్టరేట్ గేట్ ముందు ధర్నా చేస్తున్న పిఎసిఎస్ ఉద్యోగులు

పిఎసిఎస్‌ల ప్రైవేటీకరణపై ధర్నా

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పిఎసిఎస్‌లలో 50 శాతం వాటాలను ప్రైవేట్ వ్యక్తులకు, కంపెనీలకు ఇస్తూ, రైతు భరోసా కేంద్రాలను పిఎసిఎస్‌లలో విలీనం చేస్తూ 1964 సహకార చట్టానికి చేసిన చట్ట సవరణలను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎల్ఎల్ఆర్.ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట సంఘం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్ఓ శ్రీనివాసమూర్తికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఒ 38 ప్రకారం వేతనాలను అమలు చేయాలని, 2016 ఏప్రిల్ నుంచి మానిటరీ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఫార్మా ప్రమాదాలపై కలెక్టర్‌కు విన్నవిస్తున్న సిఐటియు నేతలు

కూరగాయల ధరల పెరుగుదలపై ఐద్వా ఆందోళన

అనకాపల్లి : కూరగాయల ధరల పెరుగుదలపై ఐద్వా ఆధ్వర్యాన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షులు పి.మాణిక్యం మాట్లాడుతూ కేజీ టమాటాలు రూ.150, అల్లం రూ.300, రూ.కేజీ పచ్చిమిర్చి రూ.200 ఇలా రోజూ వండే కూరగాయలు రేట్లు ఆకాశాలు అంటుతున్నాయని తెలిపారు. ధరలు ఇలా ఉంటే ఏం కొనాలో ఏం తినాలో అర్థం కాని పరిస్థితుల్లో ప్రజలందరూ ఆందోళన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు డిడి.వరలక్ష్మి, లక్ష్మి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాలని ధర్నా

నక్కపల్లి : వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం సేకరించిన సాగు భూములకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. మండలంలోని రాజయ్యపేట సాగుదారులు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ రవి సుభాష్ కు వినతిపత్రం అందజేసారు.వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం ఏపీఐఐసీ అధికారులు తమ సాగులో ఉన్న భూములను సహకరించారని, ఆ భూములకు సంబంధించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. నాయకులు ఎం.మహేష్ బాబు, బి.అప్పలరాజు, కె.కాశీరావు, వి.స్వామి పాల్గొన్నారు.

కూరగాయల ధరలపై నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు, మహిళలు

నిరసన తెలుపుతున్న వైజాగ్- చెన్నై కారిడార్ నిర్వాసితులు, రైతు సంఘం నాయకులు

పలు సమస్యలపై స్పందనలో వినతులు

సిసిఆర్‌సి చట్టాన్ని సవరించాలంటూ..

అనకాపల్లి : కౌలు రైతులకు భూ యజమానితో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అందుకు అనుగుణంగా సిసిఆర్‌సి చట్టాన్ని సవరించాలని కోరుతూ ఏపీ కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎ.బాలకృష్ణ, నాయకులు ఎస్.రామునాయుడు, కాళ్ల తేలయ్య బాబు, కర్రి అప్పారావు కలెక్టరేట్ స్పందనలో వినతి పత్రం అందించారు. జిల్లాలో సుమారు లక్ష కుటుంబాలు కౌలు వ్యవసాయం చేస్తున్నాయని, వీరికి సిసిఆర్‌సి కార్డులు లేకపోవడంతో బ్యాంకు రుణాలు, పంట నష్ట పరిహారాలు, ఇన్‌పుట్ సబ్సిడీలు, రైతు భరోసా వంటివి దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వీరు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర రుణాలు తెచ్చి పంటలు గిట్టుబాటు కాక అప్పులు తీరక వడ్డీలు పెరిగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 12న కశింకోటలో పలమరశెట్టి జగన్నాథం (40) అనే కౌలు రైతు అప్పులు కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడని, ఆ కుటుంబాన్ని సంబంధిత అధికారులు ఇంత వరకు విచారించ లేదని, కేసు నమోదు చేయలేదని వాపోయారు.

లోవోల్టేజీ, విద్యుత్ కోతలపై..

చోడవరం : చోడవరంలో లోవోల్టేజీ, కరెంటు కోతల సమస్యలను పరిష్కరించాలని, నర్సయ్యపేట వద్ద పెండింగ్‌లో ఉన్న రెండవ విద్యుత్ సబ్ స్టేషన్‌కు తక్షణమే నిధులను మంజూరు చేసి, నిర్మించాలని కోరుతూ, రైతుకూలీసంఘం నాయకులు అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ స్పందన వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్‌రావు, నాయకులు పైల రమేష్, మరిసా నాయుడు, ఎస్.భాస్కర్ పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యపై...

కె.కోటపాడు : మండలంలోని మర్రివలస, గొండుపాలెం గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయని, అధికారులు వాటివైపు కన్నెత్తి కూడా చూడలేదని, వెంటనే కొత్తవి అమర్చాలని కోరుతూ సిపిఐ నాయకులు జిల్లా కలెక్టరేట్ స్పందనలో వినతిపత్రం ఇచ్చారు. దీంతో కలెక్టర్ రెండు రోజుల్లో సమస్య పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేచలపు కాసుబాబు, రాజాన దొరబాబు, గొర్లె దేవుడుబాబు, దమ్ము ముత్యాల నాయుడు, అప్పల ఈశ్వరరావు, రెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు.

రీ సర్వేలోపాలపై...

బుచ్చయ్యపేట : మండలంలోని రాజాంలో జరిగిన రీసర్వేలో లోపాలపై మాజీ ఎంపిటిసి మరిసా సతీష్, జిల్లా వ్యవసాయ కూలీ సంఘం ఉపాధ్యక్షులు మరిసా నరేష్ సోమవారం అనకాపల్లి కలెక్టరేట్ స్పందనలో ఫిర్యాదు చేశారు. గ్రామంలోని మరిసా అప్పలనాయుడు, సత్యారావుకు ఒక ఎకరం భూమి వారసత్వంగా వున్నా దానిని నమోదు చేయలేదని తెలిపారు. ఒకరి సాగులో ఉన్న భూమికి మరొకరికి పట్టాలను, ఉన్న భూములు కంటే తక్కువ భూములను రికార్డుల్లో నమోదు చేసి రైతులను గందరగోళానికి గురి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

గవర్ల అనకాపల్లి బ్రిడ్జిని ప్రారంభించాలని...

మునగపాక రూరల్ : మండలంలోని గవర్ల అనకాపల్లి ఆవ కాలువపై నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించి ప్రమాదాలను అరికట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు, మండల నాయకులు ఆళ్ల మహేశ్వరరావు కలెక్టరేట్ స్పందనలో వినతిపత్రం అందజేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయి పదేళ్లు కావస్తున్న నేటికీ బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు వేయక పోవడంతో ప్రారంభానికి నోచుకోక నిరుపయోగంగా ఉన్నదని పేర్కొన్నారు. పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిందన్నారు. దీనిపై చర్యలు చేపట్టి బ్రిడ్జిని ప్రారంభించి, రోడ్డు విస్తరణ చేపట్టాలని కోరారు.

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై...

యలమంచిలి రూరల్ : మండలంలోని రేగుపాలెం వద్ద పోలవరం కాలవ నుండి గ్రావెల్ అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయని, మైనింగ్, రెవెన్యూ, అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారని జనసేన నాయకులు కలెక్టరేట్ స్పందనలో ఫిర్యాదు చేశారు. తక్షణమే గ్రావెల్ అక్రమ తవ్వకాలను నిలవరించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సుందరపు విజయకుమార్, బొద్దపు శ్రీనివాసరావు, జనపరెడ్డి శ్రీనివాసరావు, బైలంపూడి శ్రీరామదాసు, పప్పల నూకన్న దొర పాల్గొన్నారు.

స్పందనకు 293 అర్జీలు

అనకాపల్లి : కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం (స్పందన) గ్రీవెన్స్ కార్యక్రమానికి వివిధ సమస్యలకు చెందిన 293 అర్జీలు వచ్చాయి. వీటిని కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి, అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డిఆర్ఓ పి.వెంకటరమణ, గ్రామ వార్డ్ సచివాలయం నోడల్ అధికారి మంజులా వాణి పాల్గొన్నారు.

తప్పుడు రిజిస్ట్రేషన్‌పై ఫిర్యాదు

దేవరాపల్లి : మండలంలోని వాలాబు గ్రామానికి చెందిన 82 ఏళ్ల పోడెల వెంకట రత్నం అనే గిరిజన వృద్ధురాలి పేరున ఉన్న 8.14 ఎకరాల భూమిని దేవరాపల్లి గ్రామానికి చెందిన కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించడంపై బాధితురాలు కలెక్టరేట్, స్థానిక తహశీల్దారు కార్యాలయంలోని స్పందనలో ఫిర్యాదు చేసింది. వాలాబు గ్రామ రెవెన్యూలో ఖాతా నెంబర్ 7518లోని 8.14 ఎకరాల భూమిని వెంకటరత్నం కుమారులు, మనవడు ఊరిలో లేని సమయంలో దళారులు బాధితురాలిని బెదిరించి నర్సీపట్నానికి చెందిన గుంటూరి నరసింహరాజు కుమారుడు గుంటూరి మహేష్ సత్యవర్మకు ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. తనను మోసం చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమికి పాస్ పుస్తకం ఇవ్వొద్దని, తనను మోసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను, తహశీల్దారును కోరారు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఆర్ఎఆర్ఎస్ ఎడిఆర్

అగ్రి ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలో ఆర్ఎఆర్ఎస్ విద్యార్థికి ప్రథమ ర్యాంకు

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రథమ ర్యాంకర్ ఢిల్లేశ్వరిని అభినందిస్తూ

ఈ ఏడాది జూన్ 20న జరిగిన వ్యవసాయక సాంకేతిక విద్య డిగ్రీ (బీటెక్) రాష్ట్రస్థాయి ప్రవేశ పరీక్షల్లో అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయిలో సుమారు 600 మంది విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు హాజరు కాగా అనకాపల్లి ఆర్ఏఆర్ఎస్ విద్యార్థి ఆర్.ఢిల్లేశ్వరి ప్రథమ ర్యాంకు సాధించింది. ఇంకా టి.హరిణి, ఎం ఉమామహేశ్వరరావు, బి స్మైలీ, పి ఆశ్రిత, జిఎన్‌డి ఫణిశ్రీ వరుసగా 3, 4, 5, 7, 8 ర్యాంకులను సాధించారు. 2023 - 24 విద్యాసంవత్సరానికి ఆర్ఏఆర్ఎస్‌కు చెందిన 18 మంది విద్యార్థులు హాజరుకాగా పదిమంది ర్యాంకులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్టు ఏడిఆర్ డాక్టర్ జగన్నాధ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌విఎస్ గోపాలస్వామిని, బోధన సిబ్బంది అభినందించారు.

మర్రిపాలెంలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని మర్రిపాలెం గ్రామంలో సోమవారం గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశ్రమశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్, నాడు నేడు కింద అభివృద్ధి చేసిన పాఠశాల, మెరుగైన రోడ్లు, కాలువలు, అంగన్వాడీ కేంద్రాలు దర్శనమిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు, సర్పంచ్ సేనాపతి లక్ష్మి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అమూల్ డెయిరీకి ఆరుగురు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక ఏఎంఏఎల్ కళాశాల వొకేషనల్ డెయిరీయింగ్ అండ్ యానిమల్ హస్బెండ్రీ కోర్స్ అభ్యసిస్తున్న ఆరుగురు విద్యార్థులు అమూల్ డెయిరీలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జయబాబు తెలిపారు. పవన్ కిరీటి, హరికృష్ణ, శ్రీ చాందిని, సోనీ, ప్రత్యూష, భాగ్యశ్రీ అమూల్ డెయిరీలో నెలకు సుమారు రూ.18 వేలు జీతానికి ఎంపికయ్యారు. అమూల్ సంస్థ జనరల్ మేనేజర్ ప్రఫుల్ల కుమార్ ఆధ్వర్యంలో ఎంపిక నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. జయబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేవియస్. మహేశ్వరరావు, కోఆర్డినేటర్ వై. వేణుగోపాల్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ నిరంజన్ కుమార్, సూపరింటెండెంట్ అనురాధ అభినందించారు.

పిడుగుపాటుకు పాక దగ్ధం

రూ.లక్ష వరకు ఆస్తి నష్టం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

మండలంలోని రాజాం గ్రామంలో సోమవారం మధ్యాహ్నం పిడుగు ఓ రైతు పాకపై పడడంతో పాక దగ్ధమైంది. లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించింది. గ్రామానికి చెందిన ఏడువాక అప్పలనాయుడు లక్ష రూపాయలు ఖర్చుపెట్టి పశువులకు, తన కుటుంబం నివాసం ఉండడానికి అనుగుణంగా పాక నిర్మించుకున్నాడు. సోమవారం మధ్యాహ్నం పాటు మెరుపులు, ఉరుములు ప్రారంభమైన వర్షంతో ఒక్కసారిగా పిడుగు పాకపై పడడంతో మంటలు చెలరేగాయి. పాకలో వున్న 500 వరకు కొబ్బరిబొండాలు, ఐదు బస్తాల ఎరువులు, బట్టలు, తిండి గింజలు పూర్తిగా కాలిపోయాయి. పిడుగు పడే సమయంలో కుటుంబీకులందరూ వ్యవసాయ పనుల్లో ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ మరిసా నాని తెలిపారు.

మొక్కుబడి సమావేశాలు ఎందుకు?

మండల పరిషత్తు సమావేశంలో సభ్యుల ఆగ్రహం

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట

మండలంలోని ఎంపిడిఓ, ప్రభుత్వ శాఖల అధికారుల పనితీరుపై ప్రజా ప్రతినిధులు ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను పట్టించుకోని మొక్కుబడి సమావేశాలు ఎందుకని ప్రశ్నించారు. వైస్ ఎంపిపి దొండా లలిత అధ్యక్షతన సోమవారం బుచ్చయ్యపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి గైర్హాజరైన విద్యుత్తు, ఆర్‌అండ్‌బి తదితర శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత సమావేశాల నుండి యంత్ర సేవ టిల్లర్లకు సబ్సిడీ మంజూరు కాలేదని మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోలేదని చింతపాక సర్పంచ్ శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. పోలేపల్లిలో రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణానికి విజ్ఞప్తి చేసినా ఆర్డబ్ల్యుఎస్ అధికారులు స్పందించలేదని సర్పంచ్ పైడినాయుడు మండిపడ్డారు. లబ్ధిదారులకు, సర్పంచ్‌కు సమాచారం లేకుండా పెదపూడి జగనన్న కాలనీలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ 45 ఇళ్లు రద్దు చేశారని, వీరిలో కొంతమంది ఇల్లు నిర్మించుకున్నా బిల్లులు లేక ఇబ్బంది పడుతున్నారని సర్పంచ్ వర కృష్ణ తెలిపారు. కాలనీకి ఇప్పటివరకు విద్యుత్ సౌకర్యం లేదని చెబుదామంటే విద్యుత్ శాఖ అధికారులు సభకు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. మండలంలోని చెరువులు ఆక్రమణకు గురవుతున్నా అధికారులు పట్టించుకోలేదని దిబ్బిడి, పోలేపల్లి, చింతపాక, పెదపూడి సర్పంచులు పెదిరెడ్ల మాణిక్యం, సీతా పైడినాయుడు, గొలజాన శ్రీను, వరకృష్ణ తెలిపారు. మరో వైపు మీడియాకు సైతం సమాచారం ఇవ్వపోవడంపై మండిపడ్డారు. జడ్పిటిసి దొండా రాంబాబు, కో ఆప్షన్ మెంబర్ అచ్చంనాయుడు, తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపిడివో సువర్ణ రాజు, చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

నిలదీస్తున్న సభ్యులు

సర్పంచులు ఖాతాల నుండి దారిమళ్లించిన నిధులను జమ చేయాలి

ప్రజాశక్తి - పరవాడ : సర్పంచుల ఖాతాల నుండి నిధులను దొంగలించి దారి మళ్లించిన రూ.8660 కోట్లు వెంటనే జమ చేయాలని సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, ఉపాధ్యక్షులు చింతకాయల ముత్యాలు, మోటూరు సన్యాసినాయుడు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 2022 -23 సంవత్సరానికి గాను 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2010 కోట్లుకుగాను రూ.988 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని, వాటిని త్వరలో సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతాలో జమ చేస్తామని, రెండవ విడత నిధులకు ప్రతిపాదనలు పంపుతామని కమిషనర్ లిఖిత పూర్వక ప్రకటనను వారు తీవ్రంగా ఖండించారు. 2022 -23వ ఆర్థిక సంవత్సరం పూర్తయి నాలుగు నెలలైందని, రెండేళ్ల క్రితం పంపాల్సిన ప్రతిపాదనలు ఇప్పుడు పంపడం అంటే రాష్ట్ర అభివృద్ధిపైనా, గ్రామాలపైనా రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అభిప్రాయం ఉందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. సర్పంచుల సంతకం లేకుండా దారిమళ్లించిన రూ.8660 కోట్లపై లిఖితపూర్వక సమాధానం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచుల ఖాతాలో జమ చేసేంతవరకు రాజీలేని పోరాటాలు చేస్తామని, భవిష్యత్ కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

చోడవరం : వైసిపి ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని చోడవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు దేవర రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. పంచాయతీలకు గతంలో నిధులు కేటాయించేవారని, ప్రస్తుతం నిధులు కేటాయించకపోగా, కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం మింగేస్తుందని పేర్కొన్నారు. దీంతో నిధులేక గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని కోరారు.

బాల్య వివాహాలపై పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి

బాల్యవివాహాలు నేరమని తెలియజేస్తూ సీడ్, కేఎస్‌సిఎఫ్ సంస్థలు రూపొందించిన తస్మాత్ జాగ్రత్త పోస్టర్‌ను కలెక్టరేట్లో సోమవారం జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో పాతుకుపోయిన మూఢనమ్మకాలను పోగొట్టేందుకు, బాల్య వివాహాలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు అన్ని విధాల చైతన్యం కలిగిస్తున్నాయని తెలిపారు. బాల్య వివాహం జరిపించడంలో పాల్గొన్న ప్రతి వ్యక్తి చట్టపరంగా శిక్షార్హులన్నారు. బాల్యవివాహాలు అరికట్టేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1800102 7222 లేదా 1098 నెంబర్లకు ఫోన్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ సంస్థ పిడి అనంతలక్ష్మి, డిఎంహెచ్ఓ డాక్టర్ హేమంత్, సీడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ రాజు, కోఆర్డినేటర్లు కేయూ చిన్నారావు, గణపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరభద్రరావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- అనకాపల్లి : మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు జన్మదినం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జివిఎంసి 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ఆధ్వర్యంలో గవరపాలెం వారి స్వగృహం వద్ద కేక్ కట్ చేసి పేదలకు చీరలు, బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొణతాల మురళీకృష్ణ, కర్రి శివ నారాయణ, పెట్ల నాగేశ్వరావు, డివి నర్సింగరావు, బొడ్డేడ శంకరరావు, కర్రి మోది నాయుడు, కెప్టెన్ అప్పారావు, చదరం పరమేశ్వరరావు, విల్లూరి నారాయణరావు, కాండ్రేగుల చందు, అప్పలనాయుడు, బి.గణేష్, వై నాగరాజు, కె అప్పలనాయుడు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

అడ్డదారుల్లో గెలిచేందుకు వైసిపి కుట్ర

ప్రజాశక్తి-అనకాపల్లి : రానున్న ఎన్నికల్లో వైసిపి అడ్డదారుల్లో గెలిచేందుకు కుట్రలు పండుతోందని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆరోపించారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జగన్ రెడ్డి పరిపాలన తీరు ఇండియా టుడే సర్వేలో 11వ స్థాయికి దిగజారిందని, ప్రశాంత్ కిషోర్ సర్వే ఐ ప్యాక్ టీం సభ్యులు ఎమ్మెల్యేల పనితీరు ఏమి బాగోలేదని, ఇప్పుడు ఎమ్మెల్యేలుగా ఉన్న 40 మంది సభ్యుల డిపాజిట్ కూడా రాదని చెప్పడం జగన్మోహన్ రెడ్డిలో ఆందోళనలో రేపుతుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతున్నామని తెలుసుకున్న వైసిపి అడ్డదారులలోనైనా గెలవడానికి నిర్ణయించుకొని అధికారులను లోబరుచుకొని దొంగ ఓట్లను నమోదు చేయడం చేస్తుందని, ప్రత్యర్థి పార్టీల సానుభూతిపరుల ఓట్లు భారీగా తొలగించే పనిలో పడిందని ఆరోపించారు. సమావేశంలో టిడిపి నాయకులు డాక్టర్ కెకెవి.నారాయణరావు, కోట్ని రామకృష్ణ పాల్గొన్నారు.

పింఛను ఇవ్వాలని రైతుల ధర్నా

ప్రజాశక్తి-వడ్డాది : 50 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు పెన్షన్ అందించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి అప్పలరాజు ఆధ్వర్యాన బుచ్చయ్యపేట మండలం వడ్డాది సచివాలయం 1 వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. తెలంగాణలో మాదిరిగా ప్రతి ఎకరాకు రైతుకు పదివేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సహాయంగా అందించాలని కోరారు. పంట రుణమాఫీ రూ.2.5 లక్షల వరకు చేయాలన్నారు. పెరుగుతున్న వ్యవసాయ పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న నిర్వాసితులు

ఆర్‌జిఎల్ పరిశ్రమ వద్ద నిర్వాసితుల ఆందోళన

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని రాంకీ ఫార్మాసిటీ ఎస్ఇజెడ్‌లో ఆర్‌జిఎల్ పరిశ్రమ గేట్ వద్ద సోమవారం నిర్వాసితులు ఆందోళన చేపట్టారు. వీరికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గనిశెట్టి, వైసిపి నాయకులు ఇల్లపు ప్రసాద్ మాట్లాడుతూ నిర్వాసిత కార్మికులను, రెండేళ్ల పూర్తి చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, స్థానికులకు 75శాతం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం యాజమాన్యంతో జరిగిన చర్చల్లో కార్మికులను విధుల్లోకి తీసుకోవడానికి, యాజమాన్యానికి తెలియజేసి పర్మినెంట్ చేయడానికి చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. పరవాడ సిఐ పి ఈశ్వరరావు పోలీస్ అధికారులు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఇల్లపు వాసు, బొద్దపు చెన్నారావు, బుగిడి రామ గోవిందా, కె ఈశ్వరరావు, నిర్వాసిత కార్మికులు పాల్గొన్నారు.

నడిస్తే విద్యుత్ ఉత్పత్తయ్యే పరికరం రూపకల్పన

ప్రజాశక్తి-అనకాపల్లి : మనం నడిచే సమయాలలో విద్యుత్ ఉత్పత్తి అయ్యేలా పరికరాన్ని అనకాపల్లి దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు రూపొందించారు. విద్యార్థులు పర్రిజలం, ఎన్ శ్రీచరణ్ రూపొందించిన ఈ పరికరానికి పీజో ఎలక్ట్రిక్ సెన్సర్స్ ఉపయోగించినట్లు తెలిపారు. మనం నడిచినపుడు ఈ సెన్సర్స్ ఆక్టివేట్ అయ్యి విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఈ పరికరాన్ని తయారు చెయ్యడానికి కేవలం రూ.300 ఖర్చు చేసినట్లు ప్రాజెక్ట్ ఇంజనీర్ బి.శేషగిరి రావు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కి గైడ్‌గా ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ గోపాలమ్మ వ్యవహరించారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, ఇంఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ కె.పార్వతి, ప్రాజెక్ట్ ఇంజనీర్ బి. శేషగిరిరావు అభినందించారు.

6న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ధర్నా

ప్రజాశక్తి- అనకాపల్లి : ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద ఈనెల 6న జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక కోడుగంటి గోవిందరావు భవనంలో ధర్నా గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వియ్యపు రాజు, సత్తిబాబు వెంకటేష్, శ్రీను, నాయుడు, సురేష్, అప్పలరాజు, మోహన్ సంతోష్, పవన్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు ప్రారంభం

ప్రజాశక్తి - యలమంచిలి : యలమంచిలి రామనగర్‌లో టిడ్కో నిర్మించిన 432 ఇళ్లను సోమవారం రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల్ని ఎంపిక చేసినప్పటి నుంచీ పారదర్శకంగా వ్యవహరించామని తెలిపారు. అయితే స్థానిక మున్సిపల్ సిబ్బంది ముందు రోజు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినప్పటికీ వర్షం కారణంగా సభ జరగలేదు. లబ్ధిదారులంతా వారి వారి ఇళ్ల ముందు ఏర్పాటు చేసిన డెకరేషన్ సైతం వర్షం గాలికి ఎగిరి పోవడంతో సిబ్బంది, పోలీసులు, పార్టీ కార్యకర్తలంతా ఎవరికి దగ్గరలోని ఇళ్లలోని ఇళ్లలోకి చొరబడి తలదాచుకున్నారు. పరిస్థితి గమనించిన రాజకీయ నాయకులంతా చెల్లాచెదురై తడచుకుంటూ ఎవరిళ్లకు వారు చేరుకున్నారు. ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేసిన గుడారాలు, బెలూన్లు చెల్లాచెదురయ్యాయి. లబ్ధిదారుల బంధువులంతా తడిచి ముద్దయి పరుగులు తీశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి.రమణమూర్తిరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమారవర్మ, మున్సిల్ కౌన్సిలర్లు, వార్డు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

హామీలకే పరిమితం

- పెచ్చులూడుతున్న అల్లూరి సమాధుల పైకప్పు
- శిథిలావస్థలో పగోడాలు
- పట్టించుకోని పర్యాటకశాఖ
- నేడు అల్లూరి 125వ జయంతి

ప్రజాశక్తి-గొలుగొండ:బ్రిటీషు దొరలపై పోరాటం చేసి మన్యం విప్లవాన్ని నడిపించిన మన్యం వీరుడు అల్లూరి చరిత్రకు నేటికీ పూర్తిస్థాయి గుర్తింపు తీసుకురావడంలో పాలకలు విఫలమయ్యారు. అల్లూరి విప్లవం చేసిన ప్రదేశాలను అభివృద్ధి చేయడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.ఈనెల 4న అల్లూరి 125వ జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం... . విశాఖ జిల్లా పద్మనాభ మండలంలో 1897 జూలై 4న అల్లూరి సీతారామరాజు జన్మించారు. తూర్పుగోదావరి జిల్లాలో విద్యాభ్యాసం పూర్తిచేసిన ఆయన విశాఖ జిల్లా కేడిపేట ప్రాంతానికి వచ్చారు.గిరిజనులను బానిసలుగా చూస్తూ మోసం చేస్తున్న ఆంగ్లేయుల అకృత్యాలను సహించలేక మన్యం విప్లవాన్ని ప్రారంభించారు. మన్యం విప్లవం నడిచిన 2 సంవత్సరాల కాలంలో అల్లూరి పేరు అంటే తెల్లదొరలు గుండెలో రైళ్ళు పరిగెత్తేవి. విప్లవ సమయంలో ఆయన వరుసగా 1922వ సంవత్సరంలో ఆగష్టు 22న చింతపల్లి, 23న కృష్ణదేవిపేట 26న రాజవొమ్మంగి, 27న అన్నవరం, అడ్డతీగల, రంపచోడవరం పోలీసు స్టేషన్లపై దాడి చేసి ఆయుదాలను స్వాధీనం చేసుకున్నాడు. దీంతో బెంబేలెత్తిన తెల్లదొరలు అల్లూరిని పట్టుకోవడానికి ఎన్నో పథకాలు వేసి విఫలమై చివరకు 1924 మే 7న మంప సమీపంలో దొంగచాటున పట్టుకున్నారు. అక్కడ నుంచి రాజేంద్రపాలెం తీసుకు

రంగులు వెలసిన ముఖద్వారం

శిథిలావస్థలో ఉన్న పగోడా

వచ్చి తుపాకీతో కాల్చి చంపారు.. అనంతరం గిరిజనులు గుర్తించడానికి కేడిపేట ఆయన మృతదేహాన్ని తీసుకువచ్చి సమాధి చేశారు. మన్యం విప్లవం సారధ్యం వహించి చారిత్రకంగా పేరు తెచ్చిన విప్లవ వీరుడు అల్లూరి నడయాడిన ఈ ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని పాలకులు అధికారులు ప్రకటనలకే పరిమిత మవుతున్నారు.

2003లో అప్పటి టిడిపి ప్రభుత్వం పర్యాటకశాఖను ఒప్పించడంతో అల్లూరి నడయాడిన ప్రాంతాలను దేశం మొత్తానికి తెలిసేలా అభివృద్ధి చేస్తామని రు.3.60 కోట్లతో కొన్ని ప్రతిపాదనలు చేసి మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ఈ సొమ్ముతో అల్లూరి సమాదులున్న పార్కులో పర్యాటకులు విశ్రాంతి కోసం కాటేజీల ఏర్పాటు, సమాధులు ఆధునీకరణ, సమాధుల వద్ద నిత్యం వెలిగేలా అఖండ జ్యోతి ఏర్పాటు, పార్కులో అల్లూరి భారీ విగ్రహం, అల్లూరి చరిత్ర తెలిసేలా చిత్రపటాలుతో మ్యూజియం ఏర్పాటు, గ్రంథాలయం, అల్లూరి స్నానం చేసి పూజలు నిర్వహించే గాదిగుమ్మి జలపాతం కాటేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు రూ.23 లక్షలతో ఆదునీకరించి, వాటి చుట్టూ ఆకర్షించే పూలమొక్కలు, పలు రకాలచెటును పెంచి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారు. పార్కులో టైల్స్ అమర్చారు. అప్పట్లో ప్రభుత్వం మారి పోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. కాంగ్రెసు ప్రభుత్వం హయాంలో పనులు మాత్రం జరగలేదు. 2013లో అప్పటి గిరిజన శాఖా మంత్రి బాలరాజు భద్రాచలం నుండి మంప, కేడిపేట, అరుకు వరకు పర్యాటక కారిడారుగా అబివృద్ధి చేస్తామన్నారు. అది కూడా కార్యరూపం దాల్చలేదు. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు రూ.90 లక్షలతో పార్కులో పర్యాటకులు సేద తీరేందుకు కట్టిన పాకలు ఏర్పాటు, విశ్రాంతి తీసుకునే సిమ్మెంటు బల్లలు, మినీ థియేటర్, గాదిగుమ్మి జలపాతం వద్ద పర్యాటకులు సేదతీరేందుకు షెడ్ల ఏర్పాటు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సంరక్షకులుగా పనిచేస్తున్న వారిని గుర్తించి వారికి వేతనాలను మంజూరు చేశారు. 2019లో మంత్రి అవంతి శ్రీనివాసరావు పార్క్ అభివృద్ధికి 50 లక్షలు మంజూరు చేస్తానని చెప్పి హామీ ఇచ్చి వెళ్లిపోయారు. ఇప్పటికీ ఆ నిధులు మంజూరు కాలేదు.

గతంలో ఏర్పాటు చేసిన ప్రగోడాలు(గడ్డితో ఏర్పాటు చేసిన ఆకర్షణమైన పాకలు) శిథిలావస్థకు చేరుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. సమాధులు ఉన్న పైకప్పు ప్రాంతమంతా పెచ్చులూడి పడిపోతుంది. పార్కులో గత రెండు సంవత్సరాల నుంచి తాగునీటి సమస్య తీవ్రంగా వుంది. దీనిపై అధికారులకు విన్నవించినా పట్టించుకునే పరిస్థితి ఎక్కడా కనిపించలేదు. అల్లూరి జాతీయ యువజన సేవా సంఘం గౌరవ అధ్యక్షులు పడాల వీరభద్రరావు ఆధ్వర్యంలో పలు మార్లు అల్లూరు నడియాడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వంతో పోరాడినప్పటికీ పూర్తిస్థాయి చర్యలు నేటికీ చేపట్టలేదు. పర్యాటక శాఖ అధికారులు 1.16 కోట్ల రూపాయలతో అబివద్ధి చేస్తామని ప్రకటించి ఏడాది కావస్తున్నా ఇప్పటివరకు కనీసం ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు.

నీటిని మోసుకొస్తున్న మహిళలు

తాగునీటికి అవస్థలు

ప్రజాశక్తి-రావికమతం:మండలంలో తట్టబంధ పంచాయతీ శివారు పొర్లుపాలెం గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని గ్రామానికి చెందిన వెంగళ రామలక్ష్మి, కొండపల్లి లక్ష్మి, వెంగళ దేవి, మురిపిండి చిన్న తల్లి, ఈశ్వరరావు, యజ్జి శ్రీను, వెంగళ నాగమణి కోరారు. ఈ గ్రామంలో సుమారు 200 కుటుంబాలు ఉండగా బుక్కెడు మంచినీరు కూడా దొరకక అవస్థలు పడుతున్నారు. గ్రామంలో మూడు మంచినీటి బోర్లు ఉండగా ఉప్పునీరు కావడంతో తాగడానికి వీలు పడలేదు. మంచి నీరు కావాలంటే గ్రామస్తులు కిలోమీటర్ దూరంలో ఉన్న ఎల్ఎన్ పురం గ్రామానికి వెళ్లి మంచినీళ్ల తెచ్చుకోవాల్సి వస్తుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోకవాడ రమణను వివరణ కోరగా... పంచాయతీలో నిధులు లేనందున మంచినీటి సౌకర్యం కల్పించలేక పోతున్నామని తెలిపారు.

సాగు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి-గొలుగొండ: మూడు తరాల నుండి ఇనాం భూములను సాగు చేసి వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్న సుమారు 500 కుటుంబాలకు పట్టాలు ఇవ్వాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర డిమాండ్ చేసారు. సోమవారం మండలంలో కొత్త ఎల్లవరం గ్రామ పంచాయతీలో జనసేన నాయకులు లోకవరపు అప్పారావు, లోవ ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ, కొత్త ఎల్లవరం గ్రామ పంచాయతీకి చెందిన సుమారు 1400 ఎకరాలకు భూమి ఎల్లవరం, రాజుపేట గ్రామాలకు చెందిన 500 మంది రైతులు సుమారు 75 సంవత్సరాల నుండి సాగు చేసుకుని జీవిస్తున్నారన్నారు. చట్ట ప్రకారం ఈ భూమిలో 1/3 వంతు భూమిని ఇనందారులైన నర్సీపట్నంకు చెందిన పూళ్ల వెంకన్న పంతులు, సాంబశివరావు మొదలగు వారికి 2/3 వంతు భూమి రైతుల పేరు మీదగా ఉందని, ఈ 1/3 వంతుకి సంబంధించి డబ్బులు రూపంలో ఇనం దారులకు ఇవ్వటానికి రైతులందరూ అంగీకరించి నప్పటికీ కూడా ఇనాం దారులు ముందుకు రాలేదన్నారు.వీరి పేరున భూమి లేనందున రెవెన్యూ శాఖ అధికారులు పట్టా పుస్తకాలు ఇవ్వడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేకుబల్ల శివ, కర్రీ సంతోష్ పాల్గొన్నారు.

పింఛన్లు ఇస్తున్న సర్పంచ్

అభయ హస్తం పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో లింగంపేట గ్రామ పంచాయతీ పరిధిలో 13 మందికి అభయ హస్తం పింఛన్లను గ్రామ సర్పంచ్ సంతోష్ కుమార్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పక్షపాత వైఖరి లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. 13 మందికి అభయ హస్తం పింఛన్లు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జల జీవన్ మిషన్ పనులకు వినతి

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో జల జీవన్ మిషన్ పనులు వెంటనే చేపట్టాలని వార్డ్ మెంబర్ మైలపల్లి మహేష్ బాబు కోరారు. సోమవారం అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు స్పందనలో వినతిపత్రం అందజేసినట్లు స్థానిక విలేకరులకు మహేష్ బాబు తెలిపారు.గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి పైపులైన్ల కుళాయిల ఏర్పాటు చేయడానికి కోటి 75 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. పైపులు, ఇతర సామగ్రి గ్రామంలో ఉంచారని, నెలలు గడుస్తున్నా ప్రారంభించ లేదన్నారు.

ఎంఇఒ -1గా అప్పారావు

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:మండలంలో తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులుగా పని చేసి మండల విద్యాశాఖ అధికారి 1 టీ అప్పారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

భూ సమస్యలపై వినతి

ప్రజాశక్తి -కొత్తకోట:తమ భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలని లేదంటే తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక నిరసన చేపడతామని రావికమతం మండలం గుడ్డిప శివారు గదపపాలెం దళిత, గిరిజన బాధితులు రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలోని స్పందనలో వినతిపత్రాన్ని సీపీఐ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా బాధితలు చేవ్వేటి దేముడమ్మ, చిన్ని అప్పారావు, చింతా అచ్చిబాబు తదితరులు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ, గుడ్డిప రెవెన్యూ పరిధిలో సర్వే నెం. 219 నుంచి 243 వరకూ గ్రామానికి చెందిన సుమారు 30 నిరుపేద కుటుంబాలకు 1989లో ఒక్కో కుటుంబానికి మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని ఇచ్చారన్నారు.అప్పటి నుంచి సాగు చేసుకుంటూ జీవిస్తూండగా అగ్రవర్ణ రైతులు తమ నుంచి లీజు పేరుతో తీసుకున్న భూములు స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. ఈ సమస్య పై అధికారులకు పిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శివలంక కొండలరావు, సీపీఐ మండల కార్యదర్శి జి.జోగిరాజు పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని ఇస్తున్న దళితులు, గిరిజనులు

రోడ్డు నిర్మించరూ..

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:మండలంలో ధర్మవరం అగ్రహారం గ్రామంలో వరహానది పక్క గుండా రోడ్డుని వేయాలని సోమవారం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.అప్పలరాజు వినతిపత్రం అందించారు. ధర్మవరం అగ్రహారం గ్రామం సమీపాన జాతీయ రహదారి ఉన్నందువలన అ గ్రామానికి చెందిన ప్రజలు, విద్యార్థులు పాత ధర్మవరం ఊరు నుంచి కొత్త ధర్మవరం గ్రామానికి వెళ తున్నారన్నారు.పెద్ద ఎత్తున బ్రిడ్జి వేయడంతో గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు

వినతిపత్రం ఇస్తున్న స్థానికులు

తాగునీటి సమస్యపై మొర

ప్రజాశక్తి-కోటవురట్ల:తాగునీటి సమస్యను పరిష్కరించండి అంటూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు పలువురు మొరపెట్టుకున్నారు, మండల కేంద్రం కోటవురట్ల2 పరిధి రాట్నాల పాలెం గ్రామానికి పలువురు తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జల జీవ మిషన్ ద్వారా పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాజుపేట గ్రామంలో ధ్రువపత్రాలు తహసిల్దారు జానకమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దత్తుడు రాజు, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్, సర్పంచ్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలపై పోరాటం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:ఐసిడియస్ పరిరక్షణ, అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి ఈనెల 10, 11తేదీలలో జరిగే నిరసనలను జయప్రదం చేయాలని ఎపి అంగ్‌వాడి వర్కర్స్ హెల్పర్స్ (యూనియన్ సిఐటియు)జిల్లా ప్రదాన కార్యదర్శి ఎం.నాగశేషు పిలుపునిచ్చారు. నర్సీపట్నం పాత మున్సిపల్ కార్యాలయ సమీపంలో సోమవారం యూనియన్ సమవేశం నిర్వహించారు. పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎం.నాగశేషు మాట్లాడుతూ, ఐసిడియస్‌లకు రానురాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయింపులు చేయలేదన్నారు. ఉద్యోగ విరమణ సదుపాయం, పెన్షన్, పీఎఫ్, ఇఎస్ఐలు అమలు చేయలేదన్నారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ నాయకులు వి.సామ్రాజ్యం, భ్రమరాంబ, మంగ, పద్మజ, సత్యవతి, వసంత, రాజేశ్వరి, వరలక్ష్మి పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అంగన్‌వాడీలు

శ్రీశ్రీశ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
మాధవధారలో కొలువైన శ్రీశ్రీశ్రీ కుంచమాంబ, కనక మహాలక్ష్మి, కొత్త మహాలక్ష్మి అమ్మవార్లు పండుగల సందర్భంగా గ్రామ ప్రజలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, అభిమానులకు, హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ కూన వెంకటరావు - జనార్ధనమ్మ దంపతులు
స్టీల్‌ప్లాంట్ సిఐటియు యూనియన్ నాయకులు, మాధవధార, మహిళా నాయకురాలు మాధవధార


సిసిరోడ్లు ప్రారంభిస్తున్న ఎంపి సత్యవతి, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

అభివృద్ధి పనులకు ప్రాధాన్యత

- ఎంపీ సత్యవతి, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

ప్రజాశక్తి -కొత్తకోట: ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరిం చేందుకే గడపగడపకు మన ప్రభుత్వం చక్కని కార్యక్రమమని అనకాపల్లి ఎంపి భీశెట్టి సత్యవతి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. చీమలపాడు పంచాయితీ శివారు తాటిపర్తి, కొంజర్తి, సికయి పాడు తదితర ఎనిమిది గ్రామాలలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. గిరిజన గ్రామాల్లో అభివృద్ధి జరగాలన్న లక్ష్యంతోనే రూ.40 లక్షలతో సిసి రోడ్లకు నిదులివ్వడం జరిగిందన్నారు. జెడ్ కొత్తపట్నం -కొత్తకోట రోడ్డు మర్మతుకు వైసీపీ నాయకులు కోరారు. రోడ్డుకు త్వరలోనే నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. కొంజుర్తిలో మరో రూ. 5లక్షలు సిసి రోడ్డుకు కేటాయిస్తామని ఎంపి సత్యవతి హామీ ఇచ్చారు. తాటి పర్తి గ్రామంలో పిడిరు పాటుకు గురైన 11 మంది యువకుల బాదిత కుటుంబాలను ఎమ్మెల్యే, ఎంపి తదితరులు పరామర్శించారు. జెడ్.కొత్తపట్నం రైతు భరోసా కేంద్రంలో వరి విత్తనాలను ఎంపి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజక వర్గ ఎన్నికల పరిశీలకుడు కోలా గురువులు, అనకాపల్లి జిల్లా వైసిపి అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ఎంపిపి పైల రాజు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ముక్కా మహలక్ష్మినాయుడు, సర్పంచ్ వంజరి గంగరాజు, లక్ష్మి సురేష్ డిసిఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, వైసీపీ జిల్లా కార్యదర్శి ఆదిమూర్తి పాల్గొన్నారు.

భారీ వర్షం

ప్రజాశక్తి-కోటవురట్ల: మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి బానుడు తన ప్రతాపాన్ని చూపగా మధ్యాహ్నం వాతావరణం ఒకసారిగా చల్లబడి భారీ వర్షం కురియడంతో మండల వాసులు ఎండ వేడిమి నుంచి కాస్త ఉపశమనం పొందారు. మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో రోడ్లన్నీ జలపాతాన్ని తలపించాయి. కార్యాలయ ఆవరణ అంతా నీటితో నిండిపోయింది.

రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

శ్రీశ్రీశ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
మాధవధారలో కొలువైన శ్రీశ్రీశ్రీ కుంచమాంబ, కనక మహాలక్ష్మి, కొత్త మహాలక్ష్మి అమ్మవార్లు పండుగల సందర్భంగా గ్రామప్రజలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, అభిమానులకు, హృదయపూర్వక శుభాకాంక్షలు
నంబాళ్ళ ఉదంతరావు
యల్లమ్మతల్లి దేవాలయం ఛైర్మన్, మురళీనగర్

శ్రీశ్రీశ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
మాధవధారలో కొలువైన శ్రీశ్రీశ్రీ కుంచమాంబ, కనక మహాలక్ష్మి, కొత్త మహాలక్ష్మి అమ్మవార్లు పండుగల సందర్భంగా గ్రామ ప్రజలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, హృదయపూర్వక శుభాకాంక్షలు
సనపల రామ్‌గోపాలరావు
శ్రీ మాధవ యువజన సమాజం కన్వీనర్
శ్రీ మాధవ యువజన సమాజం మాజీ అధ్యక్షులు
మాధవధార, విశాఖపట్నం.

శ్రీశ్రీశ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
మాధవధారలో కొలువైన శ్రీశ్రీశ్రీ కుంచమాంబ, కనక మహాలక్ష్మి, కొత్త మహాలక్ష్మి అమ్మవార్లు పండుగల సందర్భంగా గ్రామ ప్రజలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, హృదయపూర్వక శుభాకాంక్షలు
KANCHARANA SURYANARAYANA
VICE-PRESIDENT, INDIAN WEIGHTLIFTING FEDERATION
INTERNATIONAL REFEREE CHINA,
INDIAN TEAM MANAGER (2003)
UZBEKISTAN, INDIAN TEAM MANAGER (2022)
GENERAL SECRETARY, THE OLYMPIC ASSOCIATION, VISAKHAPATNAM
SREE KANAKADURGA FUNCTION HALL
Opposite 48 Busstop, Madhavadhara, Visakhapatnam-530007

శ్రీశ్రీశ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
మాధవధారలో కొలువైన శ్రీశ్రీశ్రీ కుంచమాంబ, కనక మహాలక్ష్మి, కొత్త మహాలక్ష్మి అమ్మవార్లు పండుగల సందర్భంగా గ్రామ ప్రజలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, అభిమానులకు, హృదయపూర్వక శుభాకాంక్షలు
సనపల శ్రీకాంత్
TTI, Eco Rly
శ్రీ మాధవ యువజన సమాజం మాజీ అధ్యక్షులు
మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు

శ్రీశ్రీశ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
గాయత్రి విద్యా మందిర్
GAYATHRI VIDYA MANDIR (E.M.)
Recognised by the Govt. of A.P.
Play School to X Class
ADMISSIONS
OPEN 2023-2024
Muralinagar, Madhavadhara, Visakhapatnam-7
Cell : 9493428521

శ్రీశ్రీశ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
జనసేన
మాధవధారలో కొలువైన శ్రీశ్రీశ్రీ కుంచమాంబ, కనక మహాలక్ష్మి, కొత్త మహాలక్ష్మి అమ్మవార్లుపండుగల సందర్భంగా, గ్రామ ప్రజలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు అభిమానులకు, శుభాకాంక్షలు
ఎస్.ఎస్.ఎస్ కేటరింగ్ & ఈవెంట్స్
Indoor - Out Door Catering Available
ఎస్.శివ సాగర్
డోర్.నెం. 39-20-12, వాటర్ ట్యాంక్ రోడ్డు, మాధవధార, విశాఖపట్నం-7
ఫోన్ : 8801126767, 9490950687
మీ వివాహాది శుభకార్యములకు ఆర్డర్‌పై కేటరింగ్ & డెకరేషన్స్ చేయబడును

శ్రీశ్రీశ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
మాధవధారలో కొలువైన అమ్మవార్లు పండుగల సందర్భంగా గ్రామ ప్రజలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, అభిమానులకు, హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ తమ్మినేని లోహితరావు-తమ్మినేని పద్మజ
51వ వార్డు అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ
విశాఖ పార్లమెంట్ జిల్లా సెక్రటరీ, భారతీయ జనతా పార్టీ

శ్రీశ్రీశ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
మాధవధారలో కొలువైన శ్రీశ్రీశ్రీ కుంచమాంబ, కనక మహాలక్ష్మి, కొత్త మహాలక్ష్మి అమ్మవార్లు పండుగల సందర్భంగా గ్రామ ప్రజలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, అభిమానులకు, హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ
పప్పల శ్రీహరి, స్వర్ణలత
ఈస్ట్ కోస్ట్ రైల్వే యూనియన్‌నాయకులు (ఇ.ఎల్.ఎస్)

శ్రీశ్రీశ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
మాధవధారలో కొలువైన శ్రీశ్రీశ్రీ కుంచమాంబ, కనక మహాలక్ష్మి కొత్త మహాలక్ష్మి అమ్మవార్లు పండుగల సందర్భంగా గ్రామ ప్రజలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, అభిమానులకు, హృదయపూర్వక శుభాకాంక్షలు
ఈశ్వరరావు, మాధవధార, విశాఖపట్నం.

శ్రీశ్రీశ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
మాధవధారలో కొలువైన శ్రీశ్రీశ్రీ కుంచమాంబ, కనక మహాలక్ష్మి, కొత్త మహాలక్ష్మి అమ్మవార్లు పండుగల సందర్భంగా గ్రామప్రజలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, అభిమానులకు, హృదయపూర్వక శుభాకాంక్షలు
సనపల ఉమాపతి
Teacher
మాధవధార